Follow: @ANNTELUGU

ANN తెలుగు

26-04-2025

# మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 145 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## భారత్ సమ్మిట్ చారిత్రాత్మకం

### తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రపంచానికి చాటి చెప్పాం

**పెట్టుబడులు ఆహ్వానించాం.. టెర్రరిజాకి వ్యతిరేకంగా అందరం ఒక్కటై నిలబడదాం**

**మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, మహా:** భారత్ సమ్మిట్ ద్వారా కాంగ్రెస్ పార్టీ దిశా నిర్దేశం చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ హెచ్ఐసిసి నోవాటెల్ లో జరిగిన భారత్ సమ్మిట్ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడారు.

మిగతా 2లో

**టాప్ న్యూస్**

## వేట మొదలుపెట్టండి


- రాష్ట్రాలకు అమిత్ షా కీలక ఆదేశాలు
- అన్ని రాష్ట్రాల సీఎంలకు ఫోన్



02

## ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి సిగ్గుపడండి

- బీఆర్ఎస్‌పై ఉత్తమ్ ఆగ్రహం
- అబద్దాలు తప్పులపై బీఆర్ఎస్ బతుకు



02

## భారీగా తగ్గిన బంగారం ధర...

- అంతర్జాతీయంగా తగ్గుతున్న పసిడి ధరలు
- లక్ష నుంచి దిగివచ్చిన బంగారం ధర...



03





## సమ్మిట్ సక్సెస్

### రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు

### ఎఎన్ఎన్- మహాతో.. కాంగ్రెస్ అగ్రనేతలు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ సర్కారు నిర్వహించిన భారత్ సమ్మిట్ సూపర్ సక్సెస్ అయింది. నెహ్రూ ఆలోచనలు స్ఫూర్తి కొనసాగించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ దేశాల ప్రతినిధుల తో ఈ సమ్మిట్ నిర్వహించింది. వంద దేశాల ప్రతినిధులు తెలంగాణ ఆతిధ్యానికి, సభ నిర్వహణ తీరుతెన్నుకు ముగ్దులయ్యారు. సదస్సు నేపథ్యంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేతలు, జాతీయ ప్రతినిధులు ఎఎన్ఎన్ మహా తో ప్రత్యేకంగా మాట్లాడారు.

**శాంతి కోరే సమ్మిట్ - పీసీసీ చీఫ్ మహేష్ కుమార్**

తెలంగాణ ప్రభుత్వం ప్రపంచం శాంతి కోరే సుమ్మిట్ ని నిర్వహిస్తున్నదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

మిగతా 3లో









# ప్రధాని వెంట 140 కోట్ల మంది ప్రజలున్నారు

## ఉగ్రవాదంపై పోరుకు మోదీకి మద్దతిస్తున్నాం

**పాకిస్థాన్‌ను మరోసారి ఓడించాలి**

పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ లో కలపాలి

ఉగ్రవాదం తీవ్రవాదంపై అందరం ఏకమై పోరు చేద్దాం

హైదరాబాద్ కొవ్వొత్తుల ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ను భారత్‌లో కలపాలి. పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా ఉగ్రవాదంపై పోరు జరపాలి. అందరం ఏకమై తీవ్రవాదాన్ని అంతం చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. ఉగ్రదాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి క్రిష్ణారావు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, మేయర్ విజయలక్ష్మి, విజయశాంతి, వంశీచంద్ రెడ్డి, భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మిగతా 2లో

## టెన్షన్.. టెన్షన్

### భారత్ ముందు 4 ఆప్షన్లు

ఉద్వేగ పరిస్థితుల్లో కేంద్రం నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

02

### ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా..

## పూర్తి మద్దతిస్తాం

భారతీయులంతా ఐక్యంగా ఉండటం ఎంతో ముఖ్యం

లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ




**శ్రీనగర్:** భారతీయులందరూ ఐక్యంగా ఉండటం అవసరమని.. తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని స్పష్టం చేశారు. శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్.. లెఫ్టినెంట్ గవర్నర్, సీఎంతో భేటీ కావడంతోపాటు ఉగ్రదాడి బాధితులను కలిసి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. "సమాజాన్ని విభజించడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని.

మిగతా 2లో

## రాహుల్ కశ్మీర్ వెళ్లడానికి కారణం ఇదే

- దేశ ఐక్యతను సవాల్ చేస్తే.. ఊరుకోవద్దు
- ఇది తప్పుల గురించి మాట్లాడాల్సిన సమయం కాదు
- గాయాలను నయం చేసేలా యావత్ దేశానికి సందేశం పంపాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ విదేశాంగ శాఖ మంత్రి సల్మాన్ ఖుర్షిద్



వివరాలు 2లో

## పెరగనున్న సిమెంటు ధరలు

### అంచనా వేసిన క్రిసిల్

- పెరగనున్న సిమెంట్ వినియోగం
- రాష్ట్రాల బడ్జెట్‌లో ప్రతిపాదనలు కూడా కారణం



02

## ఎమ్మెల్సీ ఎంఐఎందే

### బీజేపీపై ఘనవిజయం

- పదిరోజులు మీటింగ్‌లు పెట్టి హడావుడి
- ఒక్క ఓటు కూడా పెంచలేకపోయిన నాయకులు

02

### ఓరుగల్లు దారిలో.. 100 కోట్ల సభ..

## గులాబీ మాస్ జాతర

### రజతోత్సవ సభకు సర్వం సిద్ధం

- స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించిన కేసీఆర్... రేపే సభ
- సభా ప్రాంగణం చుట్టూ కేసీఆర్.. కేటీఆర్ కటౌట్లే
- హరీష్ కు ప్రాధాన్యం తగ్గడంపై అభిమానుల కినుక

వివరాలు 3లో



# ప్రధాని వెంట 140 కోట్ల మంది ప్రజలున్నారు

(మొదటిపేజీ తరువాయి)
భారీ సంఖ్యలో నగరవాసులు పాల్గొని పహల్గాం మృతులకు సంతాపం తెలిపారు.

**140 కోట్లమంది ఏకమై పోరు**

మొత్తం 140 కోట్ల మంది ప్రజలు ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. భారత్‌లోకి చొచ్చుకొచ్చి.. పాక్ ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. "ఉగ్రవాదంపై పోరులో 140 కోట్ల మంది ప్రజలు ప్రధాని వెంట ఉంటారు. ఈ విషయంలో మోదీకి మద్దతు తెలుపుతున్నా. బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. 1971లో పాకిస్థాన్‌కు ఇందిరాగాంధీ గట్టిగా బుద్ధి చెప్పారు. ఆనాడు ఇందిరాగాంధీని దుర్గామాతతో వాజ్‌పేయి పోల్చారు. మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి. పీవోకేను భారత్‌లో కలపాలి. ఇందిరాగాంధీని గుర్తుకుతెచ్చుకొని పాక్‌కు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పాలి. అభివృద్ధి పథంలో నడుస్తున్న భారత్‌పై ఉగ్రదాడి జరిగింది. పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా ఉగ్రవాదంపై పోరు జరపాలి. అందరం ఏకమై తీవ్రవాదాన్ని అంతం చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. ఉగ్రదాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలి" అని అన్నారు.

### ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా..
# పూర్తి మద్దతిస్తాం

(మొదటిపేజీ తరువాయి)
ఈ ఉగ్రచర్యను జమ్మూకశ్మీర్ మొత్తం ఖండించింది. వీరికి యావద్దేశం పూర్తి మద్దతుగా నిలిచింది. భారతీయులంతా ఐక్యంగా ఉండటం ఎంతో ముఖ్యం. అప్పుడే ఉగ్ర చర్యలను, వారి ప్రయత్నాలను దీటుగా ఎదుర్కోగలం. కశ్మీర్‌తోపాటు దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరం. మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి. లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రితోనూ భేటీ అయ్యా. ఏం జరిగిందో వారు వివరించారు. మా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని వారిద్దరికీ హామీ ఇచ్చా" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# టెన్షన్.. టెన్షన్
## భారత్ ముందు 4 ఆప్షన్లు
### ఉద్వేగ పరిస్థితుల్లో కేంద్రం నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ

**జమ్మూకశ్మీర్:** పహల్గం ఉగ్రదాడితో భారత్ - పాకిస్థాన్ సరిహద్దుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. పాక్ గడ్డపై ఉండే ఉగ్రవాదులు.. కశ్మీర్‌లో సృష్టించిన మారణహోమానికి భారత్ తప్పకుండా ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని.. దేశవ్యాప్తంగా డిమాండ్లు, విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్తాన్‌పై ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన భారత్.. త్వరలోనే ఏదో ఒక గట్టి చర్య తీసుకుంటుంది అనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఒకవేళ పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా పాక్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ ముందు ఎలాంటి ఆప్షన్లు ఉన్నాయి. అసలు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏం చేయనుంది అనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పాక్ రేంజర్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. గురువారం అర్ధరాత్రి నియంత్రణ రేఖ వెంబడి పలు ప్రాంతాల్లో పాక్ సైన్యం కాల్పులకు తెగబడింది. పాక్ రేంజర్ల కాల్పులను భారత్ ఆర్మీ సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. పాక్ సైన్యం కాల్పులకు ఇండియన్ ఆర్మీ ధీటుగా బదులిస్తోంది. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఆలాంటి ఉద్రిక్త ఉద్వేగ పరిస్థితుల్లో భారత్ ఎలాంటి చర్యలు తీసుకోనుంది అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగానే కాకుండా.. అంతర్జాతీయ సమాజం కూడా తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. అయితే దీనిపై కొందరు నిపుణులు తమ అంచనా చెబుతున్నారు. ఈ క్రమంలో ఈ ప్రతీకార దాడి చేసేందుకు భారత్ ముందు 4 మిలిటరీ ఆప్షన్లు ఉన్నాయని పేర్కొంటున్నారు.

**1. రఫేల్, మిరాజ్‌లను రంగంలోకి దించడం**

ప్రస్తుతం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వద్ద అత్యాధునిక ఫైటర్ జెట్లు అయిన రఫేల్, మిరాజ్ యుద్ధ విమానాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించి పాకిస్థాన్‌లోని కీలక స్థావరాలపై దాడులు చేయడం అనేది భారత వైమానిక దళం ముందు ఉన్న మొదటి ఆప్షన్. అదే సమయంలో గతంలో బాలాకోట్‌పై భారత్ చేసిన దాడి తర్వాత నెలకొన్న పరిణామాలు మళ్లీ జరగకుండా చూసుకోవాల్సి ఉంది. ప్రత్యర్థుల రక్షణ వలయాన్ని ఛేదించే సామర్థ్యాలు రఫేల్, మిరాజ్ ఫైటర్ జెట్‌లకు ఉన్నాయి. అయితే భారత్ ఈ నిర్ణయం తీసుకుంటే అందుకు అంతర్జాతీయంగా వచ్చే ఒత్తిడిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి.

**2. లైన్ ఆఫ్ కంట్రోల్‌ను దాటి దాడులు**

భారత్‌పాక్ మధ్య తాజాగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో.. సిమ్లా ఒప్పందాన్ని పక్కన పెడతామని దాయాది దేశం బెదిరించింది. అంటే రెండు దేశాల మధ్య ఉన్న నియంత్రణ రేఖను పాక్ గుర్తించనట్లు అవుతుంది. దీని వల్ల భారత్ కూడా దూకుడుగా సైనిక ఆపరేషన్లు చేపట్టే అవకాశం కల్పిస్తుంది. ఇటీవల ఎల్ఓసీ వద్ద పాకిస్తాన్ చేసిన సరిహద్దు ఉల్లంఘనలను కారణంగా చూపి.. లైన్ ఆఫ్ కంట్రోల్‌ను దాటి అక్కడ ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ ఆపరేషన్లు చేపట్టవచ్చు. ఇది భారత్ ముందు ఉన్న రెండో ఆప్షన్. అయితే ఈ నిర్ణయం తీసుకుంటే అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితులు భారత దళాలకు పెను సవాల్‌గా మారుతాయి. ఈ ఆపరేషన్లకు ఎక్కువ సమయం పట్టడం.. ఇప్పటికే పలు బలమైన పొజిషన్లలో పాకిస్తాన్ దళాలు ఉండటం భారత సైన్యానికి ప్రతికూలంగా మారే అవకాశాలు ఉన్నాయి.


**3. భారీ టార్గెట్స్‌పై సర్జికల్ స్ట్రైక్స్**

శత్రు దేశ భూభాగంలో ఉన్న భారీ టార్గెట్లను గుర్తించి వాటిపై సర్జికల్ స్ట్రైక్స్ చేయడం భారత్ ముందు ఉన్న మరో ఆప్షన్. అయితే ప్రస్తుతం పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత రెండు దేశాలు అలర్ట్ కావడంతో పాక్ కూడా సరిహద్దుల్లో భారీగా సైనిక, ఆయుధ సంపత్తిని పోగు చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో సర్జికల్ స్ట్రైక్స్ అంత సులువు కాకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. సర్జికల్ స్ట్రైక్స్ విజవంతంగా పూర్తి చేయాలంటే రియల్‌టైమ్ ఇంటెలిజెన్స్, శక్తివంతమైన దళాలు, కచ్చితమైన ప్లానింగ్ తప్పనిసరిగా కావాల్సి ఉంటుంది.



### 4. శతఘ్నులు, స్నైపర్లతో కాల్పులు

పాక్ గడ్డపై ఉన్న కీలక లక్ష్యాలను గుర్తించి.. వాటిపై భారీ శతఘ్నులు, స్నైపర్ గన్స్‌తో గురిపెట్టి కాల్పులు జరపడం భారత్ ముందున్న మరో ఆప్షన్. వీటితోపాటు భారీ మోర్టార్లను కూడా ఉపయోగించవచ్చు. వీటితో ఉద్రిక్తతలకు అవకాశం తక్కువగా ఉంటుంది. నియంత్రణ రేఖ సమీపంలో ఉన్న శత్రుస్థావరాలు, సరఫరాల మార్గాలు, ఔట్‌పోస్టులను ధ్వంసం చేసే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇలాంటి దాడులతో భారత్‌కు పెద్దగా ఫలితం ఉండదు. భారీ దాడులు చేస్తేనే భారీ ఫలితం దక్కుతుంది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో మోదీ సర్కార్ ఏం నిర్ణయం తీసుకోనుంది అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.




# భారత్ సమ్మిట్ చారిత్రాత్మకం

(మొదటిపేజీ తరువాయి)
ప్రపంచంలో కోల్డ్ వార్ జరుగుతున్న సమయంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయిన సమయంలో కొన్ని దేశాలతో కలిసి ఆనాటి ప్రధాని పండిట్ లాల్ నెహ్రూ అలీన విధానాన్ని తీసుకొని ప్రపంచానికి దిశా నిర్దేశం చూపారని అన్నారు. సుదీర్ఘకాలం తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అహింస సత్యం సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో మరోసారి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ ద్వారా దిశా నిర్దేశం చేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాల ఆధారంగా భారత్ సమ్మిట్ జరుగుతున్నదని, ఈ సమ్మిట్ లో శాంతి కాముకులు, ప్రపంచ న్యాయం కోరుకునేవారు( గ్లోబల్ జస్టిస్) ప్రోగ్రెసివ్ ఆలోచనలు కలిగిన వారు 8 ప్యానెల్స్ గా చర్చల్లో పాల్గొన్నారని తెలిపారు 100 దేశాల నుంచి హాజరైన ప్రతినిధులు లింగ న్యాయం, ఫెమినిస్ట్ ఫ్యూచర్, ఫ్యాక్ట్ వర్సెస్ ఫిక్షన్, కౌంటరింగ్ డిస్ ఇన్ఫర్మేషన్, యూత్ అండ్ పొలిటిక్స్ ఆఫ్ టుమారో, షేపింగ్ న్యూ మల్టీ ల్యాటరీజం వంటి అంశాలపై లోతుగా చర్చలు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులో నిర్వహించే భారత్ సమ్మిట్ కార్యక్రమం చారిత్రాత్మకమైన సమ్మిట్ గా నిలిచిపోతుందని అభివర్ణించారు.

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమం గురించి భారత్ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పామన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధిని మేళవించి కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను ఏ విధంగా ముందుకు తీసుకుపోతున్నామో ప్రపంచ ప్రతినిధులకు వివరించామని వెల్లడించారు. క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీ ద్వారా 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, రీజినల్ రింగ్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు మధ్య ఏర్పాటు చేస్తున్న క్లస్టర్స్, ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, నాలెడ్జ్ ఐటీ సెంటర్, ఇందిరా గిరి జల వికాసం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు, రాజీవ్ యువ వికాసం తదితర పథకాల గురించి భారత్ సమ్మిట్ హాజరైన ప్రతినిధులకు వివరించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమం పట్ల ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారని వెల్లడించారు. దేశానికే మోడల్ గా నిలవబోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా ప్రతినిధులను కోరినట్లు చెప్పారు. అదే విధంగా లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకున్న గ్లోబల్ జస్టిస్ నిర్ణయాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని ఈ సమ్మిట్ కు హాజరైన ప్రతినిధులు స్వాగతించి, అభినందించారని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు నిరసనగా, బాధితులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాదులో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కొవ్వొత్తుల ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొంటామని భారత్ సమ్మిట్ కు హాజరైన ప్రతినిధులు తెలిపారని ఈ సందర్భంగా చెప్పారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా దేశం కోసం అందరం ఒక్కటై నిలబడదామని పిలుపునిచ్చారు. శాంతి, అహింసా మార్గంలో గ్లోబల్ జస్టిస్ కోసం కాంగ్రెస్ తో కలిసి రావాలని కోరారు.



# ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి సిగ్గుపడండి
## బీఆర్ఎస్‌పై ఉత్తమ్ ఆగ్రహం
### అబద్ధాలు తప్పులపై బీఆర్ఎస్ బతుకు

**హైదరాబాద్, ఏప్రిల్ 25:** బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఎన్‌డీసీఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ) ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు.

# ఎమ్మెల్సీ ఎంఐఎందే
### బీజేపీపై ఘనవిజయం.. పదిరోజులు మీటింగ్ లు పెట్టి హడావుడి
### ఒక్క ఓటు కూడా పెంచలేకపోయిన నాయకులు

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ 63 ఓట్లతో విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి గౌతమ్‌రావుకు 25 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికలో ఎంఐఎం, బీజేపీ మాత్రమే పోటీలో నిలిచాయి. ఈ స్థానానికి 22 సంవత్సరాల విరామం తర్వాత ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికకు కాంగ్రెస్, బీఆర్ఎస్ దూరంగా ఉండగా బీజేపీ ఊహించని రీతిలో అభ్యర్థిని రంగంలోకి దింపడం ద్వారా ఈ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ విజయం సాధించారు. ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్‌కు 63 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి గౌతమ్‌రావుకు 25 ఓట్లు పడ్డాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కౌటింగ్ ఈ రోజు జరిగింది.ఈ నెల 23న జరిగిన ఎన్నికల్లో 78.57 శాతం పోలింగ్ నమోదు అయింది. మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోలయ్యాయి. 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌లో బీజేపీ , కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు పాల్గొన్నారు. ఓటింగ్‌కు బీఆర్ఎస్ కార్పొరేటర్లు దూరంగా ఉన్నారు. తొలి నుంచి గెలుపుపై ఎంఐఎం ధీమాగా ఉంది. మరోవైపు క్రాస్ ఓటింగ్‌పై బీజేపీ ఆశలు పెట్టుకుంది. తొలి నుంచి ఈ ఎన్నిక పైన మూడు పార్టీల మధ్య రాజకీయంగా చర్చ జరిగింది. ఈ నియోజకవర్గంలో ఎంఐఎం కు అత్యధిక ఓట్లు ఉన్నాయి. దీంతో.. ఎంఐఎం గెలుపు ఖాయమని అందరూ భావించారు. బీజేపీ అనూహ్యంగా బరిలోకి దిగింది. రెండు పార్టీలు తమ ఓటర్లతో చివరి వరకు భేటీలు నిర్వహించారు. ఫలితం ఎలా ఉన్నా కాంగ్రెస్, బీఆర్ఎస్ తరహాలో తాము పోటీకి దూరంగా ఉండమని బీజేపీ నేతలు తేల్చి చెప్పారు. తమ ఓట్లతో పాటుగా క్రాస్ ఓటింగ్ జరుగుతుందని బీజేపీ భావించింది. పదిరోజుల పాటు ఫుల్ గా హడావుడి చేసింది. ఆ పార్టీ నాయకులు విమర్శలు, సమావేశాలతో ఏదో జరగబోతోందన్నట్లు హడావుడి చేశారు. చివరకు అదనంగా ఒక్క ఓటు కూడా సాధించకపోవడంతో ఆ పార్టీ క్యాడరే విస్తు పోయారు. ఊహించిన విధంగానే ఎంఐఎం అభ్యర్థి విజయం సాధించారు.

# బలూచిస్తాన్‌లో బాంబు పేలుడు
## నలుగురు పాక్ సైనికులు మృతి

**మహా:** పాకిస్తాన్ లోని బలూచిస్తాన్ ప్రావిన్స్ వరుస బాంబు పేలుళ్లతో అట్టుడికి పోతోంది. గురువారం జరిగిన బాంబు దాడిలో ముగ్గురు మృతిచెందిన ఘటన మరువక ముందే మరోసారి బలూచిస్తాన్ ప్రావిన్స్ రాజధాని క్వెట్టాలో బాంబు పేలుడు జరిగింది. ఈ ఘటనలో నలుగురు పాకిస్తాన్ ఆర్మీ చనిపోయారు. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. పాకిస్తాన్ లోని అల్లర్ల జరుగుతున్న నైరుతి ప్రాంతంలో భద్రతా సిబ్బంది ప్రయాణిస్తున్న వెహికల్ కు సమీపంలో బాంబు పేలింది. అయితే ఈదాడికి ఏ గ్రూప్ బాధ్యత వహించనప్పటికీ బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పనే అనే తెలుస్తోంది. బీఎల్ఎఫ్ తరచుగా ప్రావిన్స్‌లోని భద్రతా దళాలను లక్ష్యంగా దాడులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ గత కొంతకాలంగా వేర్పాటు వాదుల తిరుగుబాటుతో అట్టుడికి పోతోంది. ఈ ప్రావిన్స్‌లో 2019లో బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ని యునైటెడ్ స్టేట్స్ ఉగ్రవాద సంస్థగా గుర్తించారు. ఈ ఉగ్రవాద సంస్థ ఆధ్వర్యంలో అనేక దాడులు జరిగాయి.

# వేట మొదలుపెట్టండి
### రాష్ట్రాలకు అమిత్ షా కీలక ఆదేశాలు
### అన్ని రాష్ట్రాల సీఎంలకు ఫోన్

**మహా :** జమ్మూకాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలో ఉన్న పహల్గాంలో 26 మంది భారతీయ పౌరులపై తీవ్రవాదులు కాల్పులు జరిపి పొట్టన పెట్టుకున్న ఘటన దేశవ్యాప్తంగా అలజడి రేపుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా పాకిస్తాన్ తో అన్ని బంధాల్ని పూర్తిగా తెంచేసుకోవడంతో పాటు ఇరుదేశాల సరిహద్దులు మూసేయడం, మన దేశంలో ఉన్న పాకిస్తాన్ పౌరుల్ని బహిష్కరించడం వంటి చర్యలున్నాయి. ఇదే క్రమంలో హోంమంత్రి రాష్ట్రాలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్తాన్ పౌరుల్ని దేశం నుంచి బహిష్కరించాలని కేంద్ర కేబినెట్ వ్యవహారాల భద్రతా కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంమంత్రి అమిత్ షా ఇవాళ కీలక ఆదేశాలు ఇచ్చారు. తమ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న పాకిస్తాన్ పౌరుల్ని గుర్తించి తక్షణం వెనక్కి పంపేయాలని ఈ ఆదేశాల్లో అమిత్ షా పేర్కొన్నారు. దీంతో పాక్ పౌరుల గుర్తింపు ప్రారంభమైంది. తమ అధికార పరిధిలో నివసిస్తున్న లేదా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులందరినీ గుర్తించి వారిని బహిష్కరించాలని హోం మంత్రిత్వ శాఖ రాష్ట్రాలను కోరింది.



హోంమంత్రి అమిత్ షా అన్ని ముఖ్యమంత్రులతో వ్యక్తిగతంగా మాట్లాడారని కూడా హోంశాఖ తెలిపింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత ఐదు దశల దౌత్యపరమైన ప్రతిఘటనలో భాగంగా పాకిస్తాన్ జాతీయుల వీసాలను రద్దు చేసినట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చేలా అన్ని వీసాలను రద్దు చేస్తామని తెలిపింది. వైద్య వీసాలు మాత్రం అదనంగా మరో 48 గంటలు మాత్రమే చెల్లుబాటు అవుతాయని కేంద్రం ఉత్తర్వుల్లో తెలిపింది. అయితే, హిందూ పాకిస్తాన్ జాతీయులకు దీర్ఘకాలిక వీసాలు చెల్లుబాటులో ఉంటాయని ప్రభుత్వం తెలిపింది.

# పెరగనున్న సిమెంటు ధరలు
## అంచనా వేసిన క్రిసిల్.. పెరగనున్న సిమెంట్ వినియోగం
### రాష్ట్రాల బడ్జెట్ లో ప్రతిపాదనలు కూడా కారణం

**మహా :** ఈ ఏడాది దేశీయ మార్కెట్‌లో సిమెంట్ ధరలు పెరగనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202526)లో సిమెంట్ ధరలు 2 నుంచి 4 శాతం (రూ.1520) మేరకు పెరిగే అవకాశం ఉన్నట్టు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ, విశ్లేషణ సంస్థ క్రిసిల్ తాజా రిపోర్టులో అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖ, గ్రామీణ హౌసింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపులు 10 శాతం పెంచిన నేపథ్యంలో సిమెంట్ రంగంలో డిమాండ్ 6.57.5 శాతం పెరుగుతుందని క్రిసిల్ పేర్కొంది. బడ్జెట్ కేటాయింపులతో పాటు ఈ ఏడాది రుతు పవనాలు సానుకూలంగా ఉండటం, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు స్పీడ్ అందుకుంటాయని, తద్వారా సిమెంట్ రంగంలో గిరాకీ ఊపందుకుంటుందని క్రిసిల్ తన ఇంటిలిజెన్స్ నివేదికలో వెల్లడించింది. గతేడాది నిరాశ పరిచిన ఇండస్ట్రీ గత ఆర్థిక సంవత్సరం (202425) సిమెంట్ ఇండస్ట్రీకి అంతగా కలిసి రాలేదు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే




సిమెంట్ పరిశ్రమలో వృద్ధి రేటు 4.55.5 శాతంగానే కొనసాగింది. ఇందుకు లోక్‌సభ ఎన్నికలు, భారీ వర్షాలు కారణమని చెప్పవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో ఒక దశలో ప్రముఖ కంపెనీల 50 కిలోల సిమెంట్ బస్తా రూ.300కి కూడా పడిపోయింది. ప్రసుతం కోలుకుని రూ.350 నుంచి రూ.360 మధ్య ట్రేడవుతోంది. ప్రధానంగా ప్రధానమైన 12 రాష్ట్రాలు ప్రకటించిన తమ బడ్జెట్‌ల కారణంగా దేశీయ సిమెంట్ డిమాండ్‌లో 63.65 శాతం భర్తీ చేయనున్నాయి. ఇది సిమెంట్ రంగానికి సానుకూలమని, గిరాకీ పుంజుకునేందుకు దోహదపడుతుందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ సెహుల్ భట్ చెప్పారు.

# రాహుల్ కశ్మీర్ వెళ్లడానికి కారణం ఇదే
## దేశ ఐక్యతను సవాల్ చేస్తే.. ఊరుకోవద్దు
### ఇది తప్పుల గురించి మాట్లాడాల్సిన సమయం కాదు
### గాయాలను నయం చేసేలా యావత్ దేశానికి సందేశం పంపాలి
### కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ విదేశాంగ శాఖ మంత్రి సల్మాన్ ఖుర్షిద్

**హైదరాబాద్:** దేశ ఐక్యతను పదే పదే ప్రశ్నించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే.. తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు కొన్ని నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ విదేశాంగ శాఖ మంత్రి సల్మాన్ ఖుర్షిద్ సూచించారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ జస్టిస్, సమానత్వం, ప్రగతిశీల సహకారంపై 100కి పైగా దేశాల ప్రాతినిధ్యంతో ప్రొగ్రెసివ్ అలెయెన్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే భారత్ సమ్మిట్ 2025 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై స్పందించారు. ఈ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలపై మాట్లాడుతూ "ఇది తప్పుల గురించి మాట్లాడాల్సిన సమయం కాదు. జాతీయ ఐక్యతను ప్రదర్శించే సమయం. ఇది మన దేశంపై జరిగిన దాడి. మన సోదరభావం, సామరస్యత, సంస్కృతికి సవాల్. దేశ ప్రజలందరితో పాటు రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని నిశ్చయించుకున్నాయి. ఈ సమయంలో కేంద్రం నుంచి నిర్దిష్టమైన, దృఢమైన చర్యలు ఉంటాయని ఆశిస్తున్నాం" అని అన్నారు.

**ఇది కేవలం ఒక అడుగు మాత్రమే**

పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంపై స్పందించిన ఖుర్షిద్.. పాక్‌ని దెబ్బకొట్టేలా ఇది కేవలం ఒక అడుగు మాత్రమే అని అన్నారు. కానీ, మనకు జరిగిన నష్టానికి ఇది ఓ నిర్ణయాత్మకమైన ప్రతిస్పందన అవుతుందని ఎవరూ విశ్వసించడంలేదని పేర్కొన్నారు. తర్వాత ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉందని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తాము ఇప్పటికే చెప్పామన్నారు. బిహార్‌లోని మధుబనిలో నిన్న జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోదీ అకస్మాత్తుగా ఇంగ్లిష్‌లో ప్రసంగించడం అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ వ్యూహంలో భాగమా? అని వస్తోన్న ప్రశ్నలకు స్పందిస్తూ.. "ఇది ఎన్నికల ర్యాలీలు లేదా ఎన్నికల సమయం అని మేం అనుకోవడంలేదు. దేశ ఐక్యతపై దాడి జరిగింది. జాతీయ ఐక్యతను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. రాహుల్ గాంధీ ఇక్కడికి రావడానికి బదులుగా కశ్మీర్ వెళ్లడానికి కారణం కూడా ఇదే. గాయాలను నయం చేసేలా యావత్ దేశానికి సందేశం పంపడం కోసమే ఆయన అక్కడికి వెళ్లారు" అని ఖుర్షిద్ చెప్పారు.



# క్రూరదాడి సయీద్ పనే..

## దాడి చేసి అడవుల్లోకి పారిపోవడం వారి శైలి.. భారత నిఘావర్గాల అనుమానం

**మహా:** పహల్గాం క్రూర దాడికి కర్త, కర్మ, క్రియ మాత్రం మోస్ట్ వాంటేంట్ టెర్రరిస్ట్, లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్ అని భారత నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. జమ్ము లోయలో గతంలో జరిగిన పలు ఉగ్రదాడులను పోస్ట్‌మార్టం చేస్తున్న అధికారులకు గతంలో లష్కరే తోయిబా మ్యాడ్యూల్‌తో దీనికి సమీప్యత ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఉగ్రదాడి చేశాక అడవుల్లోకి వెళ్లి దాక్కోవడం లష్కరే తోయిబా మిలిటెంట్ల ప్రత్యేకత. గతేడాది సోనామార్గ్, బూటా పథ్రి, గండేర్బల్‌లో జరిగిన ఉగ్రదాడులు జరిగాయి. ఈ దాడుల సమయంలో అదే చేశారు. పాకిస్థాన్‌లో ఉండే తమ హ్యాండ్లర్ల నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు వాళ్లు అడవుల్లోనే ఉండిపోతారు. తాజాగా పహల్గాం సమీపంలో ఉన్న బైసరన్ లోయలో ఉగ్రదాడి తర్వాత మిలిటెంట్లు చేసింది కూడా అదే. 26 మంది అమాయక ప్రజల ప్రాణాలు తీశాక ముష్కర మూకలు అడవుల్లోకి పరారయ్యారు. కశ్మీర్‌లో ఈ తరహాలో ఉగ్రదాడులకు పాల్పడుతున్న వారందరికీ పాకిస్థాన్‌లో ఉన్న లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్, డిప్యూటీ చీఫ్ సైఫుల్లా నుంచి ఆదేశాలు అందుతుంటాయని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. కశ్మీరులోని ఉగ్రవాదులకు ఆయుధాలను చేరవేయడం, దాడులకు సంబంధించిన ప్లానింగ్‌ను అందించడం వంటివన్నీ పాకిస్థాన్ సైన్యం, గూఢచార సంస్థ ఐఎస్ఐలే చేస్తుంటాయి. ఇదే విషయాన్ని భారత సైన్యం కూడా చాలా ఏళ్లుగా చెబుతూ వస్తోంది. సోనామార్గ్ ఉగ్రదాడిలో పాల్గొన్న జునైద్ అహ్మద్ భట్ కశ్మీరులోని కుల్గాం వాస్తవ్యుడు. అతడు ఏ ప్లస్ కేటగిరీ లష్కరే తోయిబా ఉగ్రవాది. కశ్మీర్‌లో లష్కరే



ఉగ్రవాదుల నెట్‌వర్క్ విస్తరణలో జునైద్ కీలక పాత్ర పోషించాడు. 2024 డిసెంబరులో జునైద్‌ను దచిగాం వద్ద భద్రతా బలగాలు ఎన్‌కౌంటర్ చేశాయి. ఆ సమయంలో అతడి వెంట ఉన్నవారు తప్పించుకొని అడవుల్లోకి పారిపోయారు.

**స్థానిక యువతను ఉసిగొల్పి**

ఆయుధాల తరలింపు, ఆహారం, నివాస వసతి వంటి ఏర్పాట్ల కోసం కశ్మీర్‌లోని స్థానికులను వాడుకోవడం లష్కరే తోయిబాకు పరిపాటిగా మారింది. లష్కరే తోయిబా ఎప్పుడూ దాని అనుబంధ ఫ్రంట్‌ల ద్వారా దాడులను చేయిస్తోంది. పాకిస్థాన్‌లో కొందరికి ట్రైనింగ్ ఇచ్చి వారిని కశ్మీర్‌లోని పలు ప్రాంతాలకు పంపుతుంది. వారి ద్వారా స్థానిక యువతలో విద్వేశాన్ని రగిలించి, వారిని ఉగ్రవాద కార్యకలాపాలకు ఉసిగొల్పుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా పాకిస్థాన్ అండదండలతో లష్కరే ఇదే చేస్తోంది. గతేడాది కొన్ని దాడులను లష్కరే తోయిబా ఇదే తరహాలో చేసింది. గత సంవత్సరం సోనామార్గ్, బూటా పథ్రి, గండేర్బల్‌లో జరిగిన ఉగ్రదాడులు జరిగాయి. దాడుల తర్వాత కూడా తీవ్రవాదులు ఇదే విధంగా అడవుల్లోకి పరారయ్యారు. ఆయా దాడుల్లో పాల్గొన్న మిలిటెంట్లలో ఎక్కువ మంది పాకిస్థానీలు, తక్కువ మంది కశ్మీరీలు ఉన్నారు. అచ్చం అదే విధంగా పహల్గామ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదుల్లోనూ ఇద్దరు పాకిస్తానీలు, ఒకరు కశ్మీరీ ఉన్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తైబా ఉగ్రవాదులే ఈ తరహా మాడ్యూల్‌లో ఉగ్రదాడులకు పాల్పడుతున్నారని భారత నిఘా వర్గాలు తెలిపాయి. ఈ రెండు కోణాలను పరిశీలించిన తర్వాత లష్కరే తైబా చీఫ్ హఫీజ్ సయీద్ కనుసన్నల్లోనే జరిగి ఉండొచ్చని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి.

**ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఇపుడే**

2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీరులో జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడి తాజాగా పహల్గాంలో జరిగినదే. సోనామార్గ్, బూటా పథ్రి, గండేర్బల్ ఉగ్రదాడులకు కొనసాగింపుగానే పహల్గాంలో లష్కరే ఉగ్రమూకలు ఎటాక్ చేసి ఉండొచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. 2024 అక్టోబరులో సోనామార్గ్‌లో సొరంగం నిర్మాణ పనులు చేస్తున్న ఆరుగురు కార్మికులు, ఒక వైద్యుడిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఆ దాడిలో కీలక పాత్ర పోషించిన ఉగ్రవాది హాషిం మూసా పహల్గాం ఉగ్రదాడిలోనూ పాల్గొన్నాడని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

# భారీగా తగ్గిన బంగారం ధర

## అంతర్జాతీయంగా తగ్గుతున్న పసిడి ధరలు.. లక్ష నుంచి దిగి వచ్చిన బంగారం ధర



**మహా :** గత నెల రోజులుగా ఉక్కిరి బిక్కిరి చేస్తున్న బంగారం ధరలు నేడు కాస్త ఊరటను అందించాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,00,000 రూపాయలు దాటగా ప్రస్తుతం అది మళ్లీ ధర తగ్గి లక్ష రూపాయల దిగువకు దిగి వచ్చింది. బంగారం ధరలు భారీగా పెరగడంతో పసిడి ప్రియులు మళ్లీ పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్ కావడంతో తగ్గిన ధరలు కాస్త ఊరట అందిస్తున్నాయని చెప్పవచ్చు బంగారం ధర గడచిన నాలుగు రోజులుగా భారీగా పెరుగుతూ వచ్చింది అయితే నేడు మాత్రం బంగారం ధర భారీగా తగ్గినట్టు గమనించవచ్చు దీంతో పసిడి ధర రూ. 1,00,000 నుంచి దిగివచ్చింది. పసిడి ధరలు ప్రస్తుతం హైదరాబాదులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 98350 గా నమోదు కాగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 90150 నమోదయింది. దీంతో పసిడి ప్రియుల్లో ఒక్క సారిగా ఆనందం వెల్లి విరిసింది. బంగారం ధరలు భారీగా తగ్గి రావడానికి ప్రధాన కారణం అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గడమే అని చెప్పవచ్చు. అమెరికాలో ప్రస్తుతం బంగారం ధర ఒక ట్రాయ్ ఔన్స్ ( 31.2 గ్రాములు) 3200 డాలర్లకు దిగి వచ్చింది. దీంతో బంగారం ధరలు ఒక్కసారిగా దిగిరావడం ప్రారంభించాయి. పసిడి ధరలు గడచిన నెల రోజులుగా భారీగా పెరగడం గమనించవచ్చు ముఖ్యంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నేటి వరకు గమనించినట్లయితే బంగారం ధర దాదాపు కనిష్ట స్థాయి నుంచి గరిష్ట స్థాయి వరకు దాదాపు 12 వేల రూపాయలు పెరిగింది. బంగారం ధర భారీగా పెరగడానికి ప్రధానంగా డాలర్ విలువ పతనం అవడమే కారణంగా చెప్పవచ్చు. డాలర్ బలహీనపడటం వల్ల బంగారం ధర మరింత వేగంగా పుంజుకుంది అని చెప్పవచ్చు. ఇన్వెస్టర్లు డాలర్ ను సురక్షితమైన పెట్టుబడి సాధనంగా భావించకపోవడంతో తమ పెట్టుబడులను బంగారం వైపు తరలిస్తున్నారు. ఫలితంగా బంగారం ధర భారీగా పెరగడం ప్రారంభించింది. అయితే గత రెండు రోజులుగా అమెరికా స్టాక్ మార్కెట్లు మంచి లాభాలతో ట్రేడ్ అవుతున్నాయి దీంతో ఇన్వెస్టర్లు మళ్లీ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు ఇందుకోసం బంగారంలో పెట్టిన పెట్టుబడులను ఉపసంహరిస్తున్నారు. ఫలితంగా బంగారం ధర భారీగా తగ్గడం ప్రారంభించిందని నిపుణులు అంచనా వేస్తున్నారు. . ఇదిలా ఉంటే బంగారం ధర ప్రస్తుతం లక్ష రూపాయల దిగువకు దిగివచ్చింది దీంతో అక్షయ తృతీయ అంటే ఏప్రిల్ 30వ తేదీన జరిగే ఈ పవిత్ర వేడుక సందర్భంగా బంగారం ధరలు మరింత తగ్గివస్తే బాగుంటుందని పసిడి ప్రియులు భావిస్తున్నారు. ఎందుకంటే అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేయడం అనేది ఆనవాయితీగా వస్తోంది ఈ ఆనవాయితీ ప్రకారం చూసినట్లయితే బంగారం ధర తగ్గినట్లయితే పత్రి ప్రియులు పెద్ద ఎత్తున బంగారం కొనుగోలు చేసే ఛాన్స్ ఉంటుంది. బంగారు ఆభరణాలు భారీగా పెరగడంతో బంగారు ఆభరణాల దుకాణాల షాపుల్లో సందడి తగ్గింది. అయితే భవిష్యత్తులో బంగారం ధర తగ్గినట్లయితే మళ్లీ డిమాండ్ పెరిగి నగల షాపులు కళకళలాడుతాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

# సమ్మిట్ సక్సెస్

## రాష్టానికి మరిన్ని పెట్టుబడులు

## ఎఎన్ఎన్- మహాతో.. కాంగ్రెస్ అగ్రనేతలు

(మొదటి పేజీ తరువాయి)

సదస్సు నేపథ్యంలో ఎఎన్ఎన్ మహా ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రగతిశీల భావజాలం కలిగిన వారిని పిలిచామని, అలాంటి భావజాలలు లేని వారు వచ్చి కూడా ఇక్కడ ఏమని ప్రసంగిస్తారన్నారు. 100 దేశాల నుండీ 400 లకు పైగా ప్రతినిధులు పాల్గొన్నారని,, మాజీ దేశ ప్రధానులు కూడా హాజరవుతున్నారన్నారు. భారత్ సమ్మిట్ తో పెట్టుబడులు కూడా రానున్నాయన్నారు.

**హైదరాబాద్ వేదిక అవ్వడం మంచి పరిణామం- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్**


భారత్ సమ్మిట్ కి హైదరాబాద్ వేదిక అవ్వడం మంచి పరిణామమని టీపీసీసీ ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. సదస్సు నేపథ్యంలో ఎఎన్ఎన్ మహా ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడారు. సమాజంలో ఉన్న అసమానతలకు వివక్షలకు ఈ సమ్మిట్ పరిష్కారం చూపుతుందని, రాహుల్ గాంధీ న్యాయ్ అనే నినాదంతో భారత్ సమ్మిట్ కొనసాగుతుందన్నారు. అందరికీ సమాన హక్కులు న్యాయం, జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు సమాన అవకాశాలు కల్పించే దిశగా సమ్మిట్ లో చర్చకు వస్తాయని, భారత్ సమ్మిట్ తో రాష్టానికి మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయన్నారు.

**ప్రపంచ సవాళ్ళపై చర్చ- ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్**

ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల పై భారత్ సమ్మిట్ లో చర్చ జరిగిందని ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ అన్నారు. సదస్సు నేపథ్యంలో ఎఎన్ఎన్ మహా ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడారు. శాంతి, సమానత్వం, అహింస తో ఏదైనా సాధ్యం అని భారత్ నిరూపించింది. ప్రపంచ ఆలోచన సరళి మారుతున్న సమయంలో భారత్ సమ్మిట్ వైపు ప్రపంచానికి చూస్తున్నదని సంపత్ కుమార్ అన్నారు.

**భారత్ సమ్మిట్ తో రైజింగ్ తెలంగాణ- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

భారత్ సమ్మిట్ కి హైదరాబాద్ వేదిక కావడం మంచి పరిణామమని, ప్రపంచంలో సవాళ్లు గా మారిన అనేక సమస్యలకు ఈ వేదిక పరిష్కారం చూపుతుందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. ఎఎన్ఎన్ మహా తో ఆయన మాట్లాడారు. సమానత్వం, న్యాయం,శాంతిపై చర్చ జరుగుతుందని.. కాంగ్రెస్ భావజాలానికి దగ్గరగా ఉన్న అందరినీ ఈ సమ్మిట్ కి ఆహ్వానించడం జరిగిందని, భారత్ సమ్మిట్ తో రైజింగ్ తెలంగాణ ప్రమోట్ అవుతుందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు.



# మోదీతో చంద్రబాబు భేటీ

- మే 2న అమరావతికి ఆహ్వానం
- ఉగ్రవాదంపై పోరులో కేంద్రానికి అండగా ఉంటాం- ఏపీ సీఎం చంద్రబాబు

**ఢిల్లీ, మహా:** ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని అన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ముఖ్యమంత్రి అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈమేరకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, హింసను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. మే 2వ తేదీన చేపట్టే రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ.. రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పనులు పున: ప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు

## సోనియా, రాహుల్ లకు నోటీసులు ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ

### లోపాలు సరిచేసి, మరిన్ని పత్రాలు ఇవ్వాలని ఈడీకి ఢిల్లీ కోర్టు ఆదేశం

### కేసు తదుపరి విచారణ మే 2కు వాయిదా

**మహా :** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తక్షణమే నోటీసులు జారీ చేయాలన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజ్ఞప్తికి ఢిల్లీ కోర్టులో తాత్కాలికంగా బ్రేక్ పడింది. సోనియా, రాహుల్ లకు నోటీసులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈడీ సమర్పించిన పత్రాల్లోని లోపాలను సరిదిద్దాలని, కేసుకు సంబంధించి మరింత నిర్ధారణతో కూడిన సరైన పత్రాలను అందించాలని న్యాయస్థానం దర్యాప్తు సంస్థను ఆదేశించింది. "పూర్తిగా సంతృప్తి చెందే వరకు నేను అలాంటి ఉత్తర్వులు జారీ చేయలేను" అని న్యాయమూర్తి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ దశలో విచారణను ఆలస్యం చేయవద్దని, నోటీసులు జారీ చేయాలని ఈడీ తరపు న్యాయవాది కోరినప్పటికీ, న్యాయస్థానం అందుకు అంగీకరించలేదు. ఈ మేరకు కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏప్రిల్ 9 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేసిన విషయం విదితమే. సుమారు రూ. 5,000 కోట్ల మేర మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ ఈ చార్జిషీట్‌లో ఆరోపించింది. ఈ పరిణామం సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై క్రిమినల్ విచారణ ప్రారంభించే దిశగా ఈడీ వేసిన కీలక అడుగుగా పరిగణిస్తున్నారు. ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చార్జిషీట్‌లో



ఐదుగురు వ్యక్తులు, రెండు కంపెనీలను నిందితులుగా పేర్కొన్నారు. వీరిలో గాంధీ కుటుంబానికి నియంత్రణ వాటా ఉన్న యంగ్ ఇండియన్ సంస్థతో పాటు, గాంధీ కుటుంబానికి సన్నిహితులుగా భావించే కాంగ్రెస్ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు ఉన్నట్లు తెలుస్తోంది. మనీలాండరింగ్‌కు సంబంధించిన లావాదేవీలు, నిధుల మళ్లింపును ధృవీకరించే పత్రాలను కూడా ఈడీ కోర్టుకు సమర్పించినట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా ఈ కేసుకు సంబంధించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు దివంగత కాంగ్రెస్ కోశాధికారులు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్‌లను కూడా ఈడీ గతంలో పలుమార్లు ప్రశ్నించింది. వారి వాంగ్మూలాలను కూడా ప్రాసిక్యూషన్ ఫిర్యాదులో చేర్చినట్లు భావిస్తున్నారు. తాజాగా కోర్టు ఆదేశాలతో, ఈడీ అదనపు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. మే 2న జరిగే విచారణలో తదుపరి పరిణామాలు వెల్లడి కానున్నాయి.



# పాకిస్తానీలు వెంటనే దేశం వదిలి వెళ్లిపోవాలి

## తెలంగాణ డీజీపీ ఆదేశాలు

**హైదరాబాద్, మహా:** 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. కేంద్రం వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో .. 'తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాము' అని స్పష్టం చేశారు.


## ఓరుగల్లు దారిలో.. 100 కోట్ల సభ..

# గులాబీ మాస్ జాతర

## రజతోత్సవ సభకు సర్వం సిద్ధం

- స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించిన కేసీఆర్... రేపే సభ
- సభా ప్రాంగణం చుట్టూ కేసీఆర్.. కేటీఆర్ కటౌట్లే
- హరీష్ కు ప్రాధాన్యం తగ్గడంపై అభిమానుల కినుక

**వరంగల్, హైదరాబాద్, మహా:** ఓరుగల్లు గులాబీ ఘల్లు ఘల్లుమంటోంది. గత ఎన్నికల్లో పూర్తిగా దెబ్బ తిన్నా.. తమకు అచ్చొచ్చిన ప్రాంతంలోనే భారీసభ పెట్టి శక్తి కూడగట్టుకోవాలని బీఆర్ఎస్ వరంగల్ సభకు రెడీ అయింది. మండుటెండాకాలంలో పది లక్షలమంది జనసమీకరణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సభ కోసం బీఆర్ఎస్ భారీగా ఖర్చు చేస్తోంది. ప్రతిపక్షంలో ఉన్న ఏ రాజకీయపార్టీ నిర్వహించనంత భారీ సభ ఇపుడు బిఆర్ఎస్ నిర్వహిస్తోంది. జనసమీకరణ, హైటెక్ ఏర్పాట్లు, భోజనాలు, సభలు, ప్రచారాలు, పాటలు, కళాకారులు, వాహనాలు, హంగామాకు రూ.100కోట్ల దాకా ఖర్చు పెడుతున్నట్లు రాజకీయవర్గాల్లో చర్చ ఉన్నది. ప్రతీ నియోజకవర్గంలో దూరాన్ని బట్టి 5 వేల నుండి 50 వేల వరకు జనసమీకరణ టార్గెట్లు విధించారు. గులాబీదళతి కేసీఆర్ స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించగా, అన్ని నియోజకవర్గాల్లోనూ కదలిక తీసుకొచ్చేయత్నం చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవం కోసం తెలంగాణ నలుమూలల నుంచి వేలాదిగా వాహనాలు తరలిరానున్నాయి. పలు జిల్లాల నుండి ఇప్పటికే కార్యకర్తలు బయలుదేరారు. ఏ కార్యక్రమం నిర్వహించినా పండుగలా చేయడం బీఆర్ఎస్ కు ఆనవాయితీ. సభ పనులు పూర్తికాగా, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుల్లో విభేదాలున్నప్పటికీ సభ ఏర్పాట్లు సజావుగా సాగే విధంగా కేసీఆర్ చర్యలు తీసుకున్నారు. ఓ సారి



కేటీఆర్, మరోసారి కవిత వెళ్ళి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభా ప్రాంగణం చుట్టూ కేసీఆర్, కేటీఆర్ కటౌట్లే దర్శనమిస్తున్నాయి. ఆదినుండీ పార్టీ క్యాడర్ తో కనెక్టివిటీ ఉన్న హరీష్ రావు కు సభ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్ లు, ఏర్పాట్లలో ప్రాధాన్యం దక్కకపోవడంపై అభిమానులు కొంత నిరుత్సాహానికి గురయ్యారు. ప్రాంతీయపార్టీల్లో ఇది సాధారణమే అయినా.. గులాబీ క్యాడర్ లో జోష్ నింపి మరో మూడున్నరేళ్ళు దీనిని కొనసాగించేలా చేయడం కేసీఆర్ కు కత్తిమీద సవాలే. రజతోత్సవ సభ విజయవంతం ద్వారా రాష్ట్ర రాజకీయాలపై బలమైన ముద్ర వేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది. అయితే ఓవైపు భారత్,పాక్ ల మధ్య యుద్ధ మేఘాలు అలుముకున్న దశలో ప్రజలను కేసీఆర్ ఎంతవరకు తన వైపు తిప్పికోగలరన్న ఆసక్తి రాజకీయవర్గాల్లో ఉంది.

## హైదరాబాద్‌లో 200 మందికిపైగా

# పాకిస్థాన్ పౌరులు


## వెతుకులాటలో పోలీసులు




**మహా :** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ పై భారత ప్రభుత్వం వేట మొదలైంది. ఇప్పటికే పాకిస్థాన్ పౌరులకు సార్క్ వీసాలను రద్దుచేసింది కేంద్ర ప్రభుత్వం. పాకిస్థాన్ పౌరులంతా తక్షణమే దేశం వీడిచి వెళ్లాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు అమిత్ షా కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో తాత్కాలిక వీసాలతో భారత్‌లోకి వచ్చిన వారి వివరాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం పంపింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరానికి 208 మంది పాక్ పౌరులు తాత్కాలిక వీసాపై వచ్చినట్టు తేలింది. వారి వివరాలపై ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ ఆరా తీస్తోంది. వీలైనంత త్వరగా వారిని గుర్తించి పాకిస్థాన్ కు పంపించాలని ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు చేసింది. సెలవులపై వెళ్లిన జవాన్లు వెంటనే రిపోర్ట్ చేయాలని ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ మేరకు జమ్మూకాశ్మీర్ పరిస్థితులపై అన్ని సైనిక విభాగాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు అధికారులు. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థాన్ పౌరులు 48 గంటల్లోగా దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో భారత్ కు వచ్చిన పాకిస్థాన్ పౌరులు తిరుగు ప్రయాణం మొదలు పెట్టారు. దీంతో పాకిస్థాన్ భారత్ సరిహద్దు అయిన పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు వద్ద భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరోవైపు తమ బంధువులను కలుసుకునేందుకు 45 రోజుల వీసాపై భారత్‌కు వచ్చామని.. ఉగ్రదాడిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

# ముమ్మర వేట

## ఉగ్రవాదుల ఇళ్ల పేల్చివేత.. ట్రాప్ గా అనుమానాలు



**మహా:** ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్న భద్రతా బలగాలకు పెను ప్రమాదం తప్పింది. పుల్వామా జిల్లా త్రాల్‌లోని మోంఘమా ప్రాంతంలోని లష్కరే తొయిబా ఉగ్రవాదులు అసిఫ్ షేక్.. అవంతిపొరలో అదిల్ తోకర్‌ల నివాసంలో సైన్యం సోదాలు నిర్వహిస్తుండగా అనుమానాస్పద వస్తువులు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమై సురక్షిత ప్రదేశానికి వెళ్లిన కొద్ది సెకెన్లలో ఆ ఇంట్లో భారీ పేలుడు జరిగి ఆ ఇండ్లు నేలమట్టమయ్యాయి. పాకిస్థాన్ నుంచే ఈ దాడికి కుట్ర జరిగినట్టు భారత్ బలంగా నమ్ముతోంది. ఈ ఘటనలో ఇద్దరు సైనికులు గాయపడినట్టు తెలుస్తోంది. భద్రతాబలగాలు తమ ఇళ్లకు వస్తారన్న నమ్మకంతో ఐఈడీలు అమర్చి పేలుళ్లకు పాల్పడినట్లుగా సైన్యం అనుమానిస్తుంది. ఉగ్రవాదుల ఇళ్లు ధ్వంసమైన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అయితే గురువారం రాత్రి సైన్యమే ఉగ్రవాదుల ఇళ్లను పేల్చేసి ఉంటుందని భావిస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో మారణకాండకు పాల్పడిన ఉగ్రవాదుల్లో ఆసిఫ్, అదిల్ హస్తం కూడా ఉన్నట్లు భావిస్తున్నారు. దర్యాప్తులో వీరి పేర్లను కూడా పోలీసులు చేర్చారు. కశ్మీర్ కు చెందిన అసిఫ్, ఆదిల్ లు దాడి తర్వాత మిగతా ఉగ్రవాదులతో కలిసి పిర్‌పంజల్ పర్వతాల్లో దాక్కొని ఉండొచ్చని భద్రతా బలగాలు భావించి గాలింపు చేపట్టాయి. డ్రోన్‌లు, భద్రతా బలగాల కూంబింగ్‌తో ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నాయి. 2018లో పాక్‌కు వెళ్లిన ఈ ఇద్దరూ.. లష్కరే తాయిబా ఉగ్ర సంస్థలో చేరి శిక్షణ తీసుకున్నారు. ఈ ఇద్దరూ ఈ మధ్యే మరో నలుగురితో కలిసి కశ్మీర్‌లోకి చొరబడినట్లు భద్రతా బలగాలు భావిస్తున్నాయి. అదిల్ హుస్సేన్ తోకర్‌కు ఇద్దరు సోదరులు. అనంత్ నాగ్‌లో కొంత భూమి ఉంది ఈ కుటుంబానికి. అసిఫ్ కుటుంబానికి సంబంధించిన వివరాలు అందుబాటులో లేవు. పహల్గాం దాడి తర్వాత ఈ ఇద్దరి కుటుంబాలను భద్రతా బలగాలు రహస్య ప్రాంతానికి తరలించి విచారణ జరుపుతున్నట్లు అక్కడి మీడియా సంస్థలు కథనం. అనంత్ నాగ్ పోలీసులు ఈ ఇద్దరితో పాటు మరో ఇద్దరు పాక్ టెర్రరిస్టులపై రూ.20 లక్షల రివార్డు సైతం ప్రకటించారు.

మహా పత్రిక
ANN తెలుగు
సోమవారం, హైదరాబాద్ | 14-04-2025
WWW.MAHAADAILY.COM



## యాపిల్ ఇండియా

# ఐ ఫోన్ c/o భారత్





అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో, యాపిల్ తన అమెరికా మార్కెట్ కోసం ఐఫోన్‌ల తయారీ మొత్తాన్ని భారత్‌కు తరలించాలని యోచిస్తోంది. అధిక టారిఫ్‌ల భారం, ప్రత్యామ్నాయ సరఫరా గొలుసుల కోసం అన్వేషణ ఈ నిర్ణయానికి కారణం. 2026 నాటికి ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. ఇది 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి పెద్ద ఊపునిస్తుంది.

## అమెరికా చైనా నుండి తయారీ కంపెనీలన్నీ షిఫ్ట్

### భారత్‌కు బిగ్ బూమ్

### ఇక అమెరికాలో మొత్తం మన ఐఫోన్లే

### భారత్‌లోనే తయారీ.. యాపిల్ బిగ్ స్కెచ్!

అమెరికా చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం, ఒకరిపై ఒకరు భారీగా సుంకాలు విధించుకుంటుండటంతో ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులు గణనీయమైన మార్పులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో, టారిఫ్‌ల భారం నుండి తప్పించుకోవడానికి టెక్ దిగ్గజం యాపిల్ కీలకమైన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, అమెరికా మార్కెట్‌లో విక్రయించే ఐఫోన్‌ల తయారీ మొత్తాన్ని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు ధ్రువీకరించాయి.

ఈ కథనాల ప్రకారం, 2026 నాటికి అమెరికా మార్కెట్ కోసం ఐఫోన్‌ల తయారీ ప్రక్రియ పూర్తిగా భారత్ కేంద్రంగానే జరిగేలా యాపిల్ వ్యూహాలు రచిస్తోంది. ప్రస్తుతం, అమెరికా వెలుపల తయారవుతున్న ఐఫోన్‌లలో భారత్ వాటా కేవలం 14 శాతమే కాగా, దాదాపు 80 శాతం ఐఫోన్‌లు చైనాలోనే ఉత్పత్తి అవుతున్నాయి. అయితే, తాజా సుంకాల విధానాల నేపథ్యంలో యాపిల్‌పై ఆర్థిక భారం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. చైనా నుంచి ఐఫోన్లను అమెరికాకు దిగుమతి చేసుకుంటే, దాదాపు 145 శాతం వరకు పన్ను చెల్లించవలసి ఉంటుంది. దీని కారణంగా, చైనా, భారత్‌లో తయారయ్యే ఐఫోన్‌ల ధరల మధ్య అమెరికా మార్కెట్‌లో భారీ వ్యత్యాసం ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి యాపిల్ తన తయారీని భారత్‌కు మార్చాలని యోచిస్తోంది. ఒకవేళ ఇది నిజమైతే, భవిష్యత్తులో అమెరికా మార్కెట్‌లో 'మేక్ ఇన్ ఇండియా" ఐఫోన్‌లే దర్శనమిస్తాయి.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మొదటిసారి ఎన్నికైనప్పటి నుంచి చైనాతో వాణిజ్యపరమైన విభేదాలు ప్రారంభమయ్యాయి. దీని ఫలితంగా, యాపిల్‌తో సహా అనేక బహుళజాతి సంస్థలు బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రం కోసం అన్వేషణ ప్రారంభించాయి. ఇదే సమయంలో, 2020లో భారత ప్రభుత్వం స్మార్ట్‌ఫోన్‌లపై తయారీ ఆధారిత ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ పథకం యాపిల్‌ను భారత్‌లో ఐఫోన్‌ల అసెంబ్లింగ్‌ను ప్రారంభించేలా ప్రోత్సహించింది. గత ఆర్థిక సంవత్సరంలో యాపిల్ భారతదేశంలో 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను తయారు చేసింది. ఇందులో 18 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను సంస్థ ఇతర దేశాలకు ఎగుమతి చేయడం విశేషం.

యాపిల్ ఈ సంభావ్య నిర్ణయం భారతదేశ తయారీ రంగానికి ఒక పెద్ద ప్రోత్సాహాన్నిస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది ఇంకా దేశీయంగా ఉపాధి అవకాశాలు పెరగడానికి దోహదపడుతుంది. అదే సమయంలో, చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్న ఇతర అంతర్జాతీయ కంపెనీలకు కూడా ఇది ఒక ఉదాహరణగా నిలిచే అవకాశం ఉంది.

# కళాశాల నిర్మాణంతో అద్భుతాన్ని ఆవిష్కరిస్తాం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

కళాశాల ముఖద్వారానికి తొలిపూజలు.. మూడవ అంతస్థకు లాంఛనంగా శంకుస్థాపన

**మహా :** కళాశాల నిర్మాణంలో అద్భుతాన్ని ఆవిష్కరించబోతున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో దాతల సహకారంతో నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ముఖద్వారం పనులను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా కళాశాల మూడవ అంతస్తు నిర్మాణం పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలను సాధారణంగా కాకుండా అత్యాధునిక సదుపాయాలతో, ఎక్కడా లేనివిధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ కళాశాలల స్థాయి సదుపాయాన్ని విద్యార్థులకు కల్పించబోతున్నామని ఆయన వెల్లడించారు. ఒక్క గంట కూడా విశ్రమించకుండా కళాశాల నిర్మాణం కోసం కూలీలు పని చేస్తున్నారని, వీలైనంత వేగంగా కళాశాల నిర్మాణాన్ని వారు పూర్తి చేస్తారని ఈ సందర్భంగా వెల్లడించారు. కళాశాల నిర్మాణానికి దాతలు ముందుకు రావడం సంతోషకరమని, వారి సహకారం వల్లనే ఎలాంటి ఆటంకం లేకుండా పనులు ముందుకు సాగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఒక పట్టుదలతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరి సహకారం ఉందని, మీడియా కూడా ఇందులో కీలక భాగస్వామిగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మూడో అంతస్తు పూజలు సీనియర్ జర్నలిస్ట్ కస్తూరి రంగనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, శ్రీశైలం తదితరులు కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్



కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేతలు చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, ఆగ్గనూర్ బస్వాం అప్ప, కొత్తూరు సుదర్శన్ గౌడ్, చలివెంద్రం పల్లి రాజు, జంగా నర్సింహులు, కొమ్ము కృష్ణ,ఇబ్రహీం, కేకే కృష్ణ, సోలి పూర్ శ్రీశైలం గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధన్ మోహన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నేత పులి మామిడి రాజేష్ గౌడ్ , జాంగారి రవి ,ఖదీర్, ఎలికట్ల మాజీ ఎంపీటీసీ శ్రీశైలం,ఖాబిర్, లింగారెడ్డి గూడ అశోక్, ముబరాక్, గోపాల్ నాయక్, నడికూడ యాదగిరి యాదవ్, రాయ్ కల్ శ్రీనివాస్, వెంకట్ నర్సింహ రెడ్డి ,టీజీ శ్రీనివాస్,మాణిక్యం, మంగ అశోక్,కుమార్ స్వామి,అన్వర్, నర్సింహులు, సీతారాం, సింగారం దర్శన్, సాజిద్ ,బండిశ్రీనివాస్, దిలీప్ కుమార్,అర్జున్ లక్ష్మన్, పద్మరం వెంకటేష్ యాదవ్, శ్రీనాథ్, మార్గం రాజేష్ కుమార్, ఆర్ గంగనమోని సత్యయ్య, సాయి, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఎడ్ల బండ్ల ర్యాలీలో డప్పు దరువు వేసిన మాజీ మంత్రి

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రచారంలో ఎర్రబెల్లి జోరు

**వరంగల్, మహా:** ఈనెల 27 తేదీన జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా పెరిగిన ఎండలను సైతం లెక్క చేయకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన సమీకరణతో పాటు రైతులు, ప్రజలను ఉత్సాహపరుస్తూ రజతోత్సవ సభకు తరలివచ్చే విధంగా ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. ఇందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం హాసంపర్తి మండలం దేవన్నపేట 65వ డివిజన్ లో రైతులతో కలిసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పెద్ద ఎత్తున ఎడ్లబండి ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, మోసపూరిత మాయ మాటలు విని మేము మోసపోయామని ప్రజలు అంటున్నారని గతంలో కెసిఆర్ ఒక విజన్ తో పని చేస్తే ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవగాహన లోపంతో ప్రజలను ఆగం పట్టిస్తున్నారని బోగస్ మాటలు చెప్పి ప్రజలను బోల్తా కొట్టించిన ఈ కాంగ్రెస్ పార్టీని తొందరలోనే బొంద పెట్టే రోజులు వస్తున్నాయని వారు అన్నారు. భూముల రేట్లు పెంచి ప్రజల




ను అభివృద్ధి చేసింది కెసిఆర్ ఐతే ఆ భూముల రేట్లు మొత్తం పడిపోయేలా చేసి వ్యవస్థను నాశనం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. రైతును రాజు చేసింది కెసిఆర్ అయితే ఆ రైతు వెన్నెముక విరిచింది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.

నాకు తెలిసి ఇద్దరే గొప్ప విజన్ ఉన్న నాయకులు నాడు ఎన్టీఆర్ ప్రజల సమక్షేమం కోసం పథకాలు పెడితే వాటి కొనసాగించిన కెసిఆర్ రైతుల కోసం సాగునీరు కరెంట్ కోతలు లేకుండా రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా పెట్టి గొప్ప నాయకుడిగా చరిత్రలో నిలిచారని కొనియాడారు. ఫించన్లు పెట్టింది ఎన్టీఆర్ అయితే దాన్ని పెంచి ఆసరా అయింది కెసిఆర్ అయితే పింఛన్లు ఎగ్గొట్టేది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. అంతేకాకుండా ముందు చూపుతో తండాలను గ్రామపంచాయతీలు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం ఆ గ్రామ పంచాయతీలకు బిల్లులు కూడా చెల్లించడానికి ముందుకు రావడం లేదు. ప్రజలు ఏదో ఈ మోసపూరిత హామీలకు మోసపోయి కాంగ్రెస్కు ఓటేసారని ప్రజలకు అర్థమైందని వారిని కూడా చైతన్యవంతం చేసి రైతులకు జరుగుతున్న నష్టానికి బిఆర్ ఎస్ పార్టీ అండగా నిలిచి ప్రతి ఒక్కరిని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుంచి రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రానున్న ప్రభుత్వంలో కెసిఆర్ ను ముఖ్యమంత్రిని చేసే దిశగా మనందరం కష్టపడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన 100 సీట్లు పక్కాగా వస్తాయని పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని ఈనెల 27 వ తేదీన నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీవిద్యాంజలి కళాశాల

## ఉత్తమ అధ్యాపకుల బోధనలతోనే ఈ ఫలితాలు

నాణ్యమైన విద్యతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం .. శ్రీవిద్యాంజలి కళాశాల ప్రిన్సిపాల్ అనిత

**రంగారెడ్డి జిల్లా మహా:** ఇంటర్ ఫలితాలలో శ్రీవిద్యాంజలి కళాశాల విద్యార్థులు 2024 25 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఇబ్రహీంపట్నం శ్రీవిద్యాంజలి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాల సత్తాను చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఫలితాలలో ప్రథమ సంవత్సరంలో కుమారి లహరి శ్రీ, అశ్విని, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బిందు ఉత్తమ మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 450కి పైగా మార్కులు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 950కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఎంతోమంది కలరని ప్రిన్సిపల్ తెలియజేశారు. అలాగే తమ కళాశాల గత 14 సంవత్సరాలుగా విద్య, విజ్ఞానం, ఉపాధి, ఉద్యోగమే లక్ష్యంగా పనిచేస్తూ తమ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని, చాలామంది విద్యార్థులు ప్రైవేటు సంస్థలలో పని చేస్తున్నారని గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ నోటిఫికేషన్ల ద్వారా నిర్వహించబడుతున్న పోటీ పరీక్షలకు హాజరవుతూ జూనియర్ లైన్మెన్లుగా, వెటర్నరీ అసిస్టెంట్లుగా, ప్రభుత్వ ఆసుపత్రులలో ల్యాబ్ టెక్నీషియన్లుగా, నర్సులుగా, 200 మంది ఎంపిక అయి వివిధ ప్రభుత్వ




సంస్థలలో ఉద్యోగులుగా పని చేస్తున్నారని.అందుకు కళాశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు. తమ కళాశాల ఎలాంటి లాభాపేక్ష లేకుండా పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ సౌకర్యాలతో కూడిన విద్యను అందిస్తున్నారని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో విద్యార్థుల పాత్ర మరియు విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో, అంకితభావంతో విద్యను బోధించిన అధ్యాపక బృందానిది ప్రముఖ పాత్ర అని, వారు అంకితభావం శ్రద్ధ కనపరచడం వలన ప్రతి సంవత్సరం మా యొక్క విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తూ ఉన్నత విద్యను పేరుపొందిన యూనివర్సిటీలలో చదువుతున్నారని ప్రిన్సిపల్ అనిత పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు.

# భూ భారతి చట్టం 2025 ద్వారా రైతు సమస్యల పరిష్కారం

## కల్వకుర్తి నియోజకవర్గంలో భూభారతి అవగాహన సదస్సు

స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ హాజరు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** భూభారతి చట్టం 2025 ద్వారా రైతు సమస్యల పరిష్కారం లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల, ఆమనగల్ మండలాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 పై మాడుగుల వాసవి ఫంక్షన్ హాల్, ఆమనగల్ లక్ష్మీ గార్డెన్ లో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు కల్వకుర్తి నియోజకవర్గం శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనదని అన్నారు. రైతుకు అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సిసిఎల్ఎ స్థాయిలలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలా వరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసత్ పట్టా మార్పిడికి తప్పని సరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, విఆర్ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వాటిని తొలగించడం ద్వారా గ్రామాలలో సమస్యలపై సమాచారం లేదని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన వారిని గ్రామ పాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించడం జరుగుతుందని, విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ



చేసే ప్రక్రియ ఈ నూతన చట్టంలో ఉందని, గతంలో ధరణి చట్టంలో ఈ అవకాశం లేదని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాలను అవగాహన చేసుకోవాలని తెలిపారు. కల్వకుర్తి శాసన మండలి సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... ధరణి చట్టంలో భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సాదా బైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్‌బిలో ఉన్న భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మాడుగులలోని వాసవి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 34 మంది లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. అంతేకాకుండా స్థానికంగా లంబాడీలకు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఆధీనంలో 54 బోరు మోటర్లను ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన బోరు మోటర్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, రెవెన్యూ, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఎల్కతుర్తి సభాస్థలి సందర్శన

**వరంగల్, మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వతేదీన జరిగే భారీ బహిరంగసభ కోసం కొనసాగుతున్న పనులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,రేగా కాంతారావు,పెద్ది సుదర్శన్ రెడ్డి,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్,జాజాల సురేందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి, పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంఛార్జి




రామకృష్ణ తదితరులతో కలిసి పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం, పినపాక,కొత్తగూడెం,అశ్వారావుపేట,ఇల్లందు నియోజకవర్గాల నుంచి సభకు వాహనాలు వచ్చే మార్గం,వాటిని నిలిపి ఉంచే స్థలం,అనంతరం తిరిగి వెళ్లే రోడ్డు వివరాలను ఎంపీ రవిచంద్ర మ్యాప్ ద్వారా నాయకులు, సమన్వయకర్తలకు వివరించారు.మ్యాప్ ప్రతులను ఎంపీ వద్దిరాజు వారికి అందజేశారు.

# కాశ్మీర్ ఉగ్ర దాడికి నిరసనగా ముస్లింల భారీ ర్యాలీ

## ఇది మానవత్వం పై దాడి, దేశంపై దాడి

ఉగ్రవాదం నశించాలని మిన్నంటిన నినాదాలు
కేంద్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా ముస్లిం మత పెద్దల పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఎలాంటి చర్యలకైనా, భారతదేశ ముస్లింల మద్దతూ ఉంటుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. దేశంలో హిందూ ముస్లింలు అన్నదమ్ములవలే కలిసిమెలిసి ఉన్నారని, దీన్ని విచ్చిన్నం చేయాలనీ ఉగ్రవాదులు చేసే కుట్రలు ఎన్నటికీ సఫలం కావని వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు



కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. అటుపిమ్మట స్థానిక తహసీల్దార్ పార్థసారధికి మెమోరాండం అందజేశారు. ఈ ర్యాలీ హాఫీజ్ సయ్యద్ మునవ్వర్ అలీ, హాఫీజ్ సయ్యద్ అజార్, సయ్యద్ ఇబ్రహీం, బాబర్ అలీ ఖాన్,సర్వర్ పాషా,షాద్ నగర్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి దాస్,జమ్రుద్ ఖాన్,రబ్ జామి, జాకిర్ హుస్సేన్,అసద్, గౌస్ జానీ,మహబూబ్, ముబీన్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, కబీర్ అహ్మద్, అలీం సకిబ్,ముస్తాక్ హుస్సేన్,పాషా, తాహేర్, ఖదీర్, సలీం, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలివేయండి

## శాంతి చర్చలకు మేము సిద్ధం.. మావోయిస్టు పార్టీ రూపేశ్ పేరుతో లేఖ

**భద్రాద్రి కొత్తగూడెం,మహా ;** నాలుగు రోజులుగా మావోయిస్టులే లక్ష్యంగా కర్రె గుట్టలపై కొనసాగుతున్న కాల్పులను వెంటనే నిలిపివేయాలని శుక్రవారం మావోయిస్టు పార్టీ నార్త్‌వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేశ్ పేరుతో లేఖ విడుదల చేశారు. బీజాపూర్, తెలంగాణా సరిహద్దుల్లో కొనసాగుతున్న కాల్పులను,కర్రెగుట్టల ముట్టడిని వెంటనే నిలిపివేయాలని పేర్కొన్నారు. శాంతి చర్చలకు ముందుకు రావాలని .చర్చల ద్వారానే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటున్నామన్నారు.శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ సిద్ధంగానే ఉంటుందన్నారు.అయితే ప్రభుత్వం ఉద్దేశ్యం వేరేలా కనిపిస్తోందని..శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కరించే అవకాశాలు ఉన్నప్పటికీ అణ




చివేత,హింసాకాండ ద్వారానే సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని లేఖలో పేర్కొన్నారు. దీని వల్లనే బీజాపూర్‌తెలంగాణా సరిహద్దుల్లో భారీ ఆపరేషన్ ప్రారంభమైందన్నారు.వెంటనే బలగాలను ఉపసంహరించుకోవాలని లేఖలో కోరారు.చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే మార్గాన్ని అనుసరించి అనుకూల వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నామన్నారు.ఈ మార్గం సానుకూల ఫలితాలను ఇస్తుందన్నారు.తుపాకీతో సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కగార్ సైనిక ప్రచారాన్ని నెలరోజులు వాయిదా వేయాలని.. విజ్ఞప్తి ని ప్రభుత్వం సానుకూల స్పందన కోసం ఆశతో ఎదురుచూస్తామని లేఖ ద్వారా తెలిపారు.

# భూములు కోల్పోయిన రైతులతో కలెక్టర్ సమావేశం

**వరంగల్, మహా;** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పోయిన గీసుకొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టరేట్ , మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ జిల్లా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యంగా వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఆర్బిట్రేషన్ పూర్త



యిందని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ ఆర్బిట్రేషన్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు కదం తొక్కిన కడ్తాల్ గిరిజన మహిళలు

ఎల్కతుర్తి సభకు భారీగా తరలి రావాలని ఇంటి ఇంటికి తిరిగి బొట్టు పెట్టి ఆహ్వానం

భారీగా తరలి రావాలన్న దశరథ్ నాయక్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించబోతున్న బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ గిరిజన మహిళలు కదం తొక్కారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీ నుండి ఇంటింటికి తిరిగి గడపగడపకు బొట్టు పెట్టి ప్రతి మహిళ సభకు హాజరుకావాలని ఆహ్వానించారు. వరంగల్ సభకు కల్వకుర్తి నియోజకవర్గంలోని 212 తాండాల నుండి ప్రతి గిరిజన సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ప్రతిజ్ఞ చేశారు. మళ్లీ కెసిఆర్ ను సీఎం చేసేంతవరకు తమ పట్టును విడబోమని గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు తాండాలకు గుర్తింపు ఉండేది కాదని, కనీసం గుక్కెడు మంచినీళ్లు తాగుదామన్నా కూడా దొరకని పరిస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గిరిజనులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా ఆరు శాతం ఉన్న రిజర్వేషన్లను 10%



పెంచి అన్ని రకాలుగా ప్రోత్సహించిన కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. దానితోపాటు తమ ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా చేసిన ఘనుడు కేసీఆర్ అని సూచించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన చూస్తుంటే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నామో, రేవంత్ సర్కార్ మళ్లీ ఇప్పుడు ఆ పరిస్థితులను పునరావృతం చేస్తుందని సూచించారు. అడుగులు అడుగేస్తూ అందరిని కలుపుకుంటూ కదం తొక్కి తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ ని మళ్లీ సీఎం చేసేంతవరకు అలుపెరగని పోరాటం చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్

## రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిది
## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** తుర్కయంజాల్ మున్సిపాలిటీలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి హాజరైన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి భారత రాజ్యాంగాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. తుర్కయంజాల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మంగమ్మ, ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీలో గడప గడపకు తిరిగి భారత రాజ్యాంగం, దేశం, దేశ ప్రజల పట్ల పలువురు అవలంబిస్తున్న తీరును ఎండగడుతూ, ప్రజలకు వివరించారు. మన దేశ రా



జ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉండాలని తెలిపారు. భారత రాజ్యాంగం పట్ల అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, రాష్ట్రా సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారీ, కాకుమాను సునీల్, సామ భీమ్ రెడ్డి, స్థానిక మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ వేళ ట్రాఫిక్ మళ్ళింపు

## ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ

**హన్మకొండ మహా:** ప్రయాణికులకు, వాహనదారులకు పోలీస్ వారి విజ్ఞప్తి 27042025 ఎల్కతుర్తి గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహా సభ మధ్యాహ్నం 12.00 గంటల నుండి మొదలయి రాత్రి 12.00 గంటల వరకు జరుగుతుంది. ఈ సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరిగిందని ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా దారి మళ్లించడం ద్వారా ప్రయాణికులు,



వాహనదారులు పోలీసులు సూచించిన దారులలో ప్రయాణించి సహకరించగలరని అందుచేత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు మళ్ళించిన దారిలోనే ప్రయాణికులు, వాహనదారులు వెళ్లి పోలీస్ వారికి సహకరించగలరని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన
# ఎమ్మెల్యే, మేయర్ పాల్గొన్న బల్దియా కమిషనర్

**హన్మకొండ, మహా;** బల్దియా పరిధిలోని 31 వ డివిజన్ సూర్జిత్ నగర్ లో ఎంపీ నిధులు (ఎంపి ల్యాడ్స్) కింద రూ. 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మామిండ్ల జక్కుల రవీందర్ యాదవ్, రాజు, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఏసీపీ రజిత, ఈ ఈ రవికుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# నీడతెరల ఏర్పాట్లను పరిశీలించిన నగర మేయర్

**వరంగల్, మహా;** ఇటీవల ఉష్ణోగ్రతలు తీవ్రతరమైన వేళ వాహన దారుల సౌలభ్యం కోసం నీడతెరల ఏర్పాటు చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.హన్మకొండ పరిధి అదాలత్ సిగ్నల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నీడ తెరలను మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రతి రోజు ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయి కి చేరుతున్న క్రమం లో నగర పరిధి లోని హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో వాహన దారులకు ఎండ నుండి ఉపశమనం కోసం సిగ్నల్ పాయింట్స్ వద్ద రెడ్ సిగ్నల్ పడినపుడు నిరీక్షించాల్సిన అవసరం ఉంటుందని ఎండ తీవ్రతల నేపథ్యం లోరక్షణ కోసం జీ డబ్ల్యూ ఎం సి తరపున నీడ తెరలను ఏర్పాటు చేస్తున్నామని హన్మకొండ ప్రాంతం లోని ప్రధాన కూడళ్లు ఐన అదాలత్ జంక్షన్ పోలీస్ హెడ్ క్వార్టర్ జంక్షన్ అశోక జంక్షన్ ములుగు రోడ్ జంక్షన్ కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ తో పాటు వరంగల్ ప్రాంతం లో పోచమ్మ మైదాన్ కాశీబుగ్గ, పోస్టాఫీస్ జంక్షన్, అవసరం మేరకు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ రవి కుమార్, డి ఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, ఏ ఈ హరి కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి చట్టం

## అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, మహా:** నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు. కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలేకపోయామని అన్నారు. ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక .. ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు. కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు. ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్, ఆర్డీఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులు దొంగిలిస్తున్న వ్యక్తి అరెస్ట్

## నిందితుడి వద్ద నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 10 లక్షల రూపాయల నగదు స్వాధీనం




**కరీంనగర్, మహా:** కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల లగేజీ బ్యాగుల నుండి చోరీలు చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ రోజు ఉదయం కమాన్ చౌరస్తా వద్ద కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా ముఖానికి మాస్క్ ధరించి తిరుగుతున్న చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన కంది సంపత్ రెడ్డి (47), అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను బస్టాండ్‌లో రద్దీగా ఉన్న బస్సుల్లో ప్రయాణిస్తూ, లగేజ్ స్టాండ్‌పై ఉన్న ప్రయాణికుల బ్యాగుల నుండి బంగారు నగలు మరియు నగదును దొంగిలిస్తున్నట్లు అంగీకరించాడు. నిందితుడు గతంలో కూడా కరీంనగర్ మరియు అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో అరెస్ట్ అయి జైలుకు వెళ్ళి వచ్చాడని పోలీసులు తెలిపారు. సంపత్ రెడ్డి ఇటీవల ఫిబ్రవరి 24న కరీంనగర్ బస్టాండ్‌లో ఒక మహిళా బ్యాగ్ నుండి 47 గ్రాముల బంగారం, ఏప్రిల్ 8న గోదావరిఖని నుండి సికింద్రాబాద్ వెళ్లే బస్సులో ఒక వృద్ధుడి బ్యాగ్ నుండి 13 లక్షల రూపాయలు, మరియు ఫిబ్రవరి 14న హైదరాబాద్ వెళ్లే బస్సులో ఒక మహిళా బ్యాగ్ నుండి 16.5 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన సొత్తును దాచి ఉంచడానికి ప్రయత్నిస్తుండగా అతన్ని పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న నగదు మరియు ఆభరణాలను సీజ్ చేసి, అతన్ని కోర్టులో హాజరు పరచనున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ కమీషనర్ తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి

## నిర్దిష్ట గడువు ఏర్పాటు.. రైతులకు చుట్టం ఈ చట్టం

## రైతు వేదికలో భూభారతిపై అవగాహన సదస్సులు



**కాటారం, మహా :** ధరణితో సాధ్యం కానీ ఎన్నో భూ సమస్యలకు కొత్త చట్టం భూభారతి ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం ద్వారా రైతులు భూ సమస్యలు పేరకపోయాయని తికమతపడ్డారని ఎన్నో రకాల ఇబ్బందులు పడ్డారని, రైతుకు భూమికి ఉన్న సంబంధాన్ని ఆ ప్రభుత్వం తెంచి వేసిందని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆరోపించారు. శుక్రవారం రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల్లోని రైతు వేదికల్లో నిర్వహించిన భూ భారతి అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సంవత్సరాలుగా భూమి సాగు చేసుకుంటున్నా పట్టాలు రాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దరణిలో అప్పీలు చేసుకునే అవకాశం లేకపోవడం వల్ల ప్రజలు సివిల్ కోర్టులకు వెళ్లాల్సి వచ్చేదని, దాని వల్ల ఎన్నో వ్యవప్రయాసలు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేసి ప్రజలకు సులువుగా భూ హక్కులు కల్పించే చట్టాన్ని తెస్తామని ప్రకటించామని, ఇచ్చిన మాట మేరకు ఈ 14వ తేదీన డా బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూ భారతి చట్టం అందుబాటులోకి తెచ్చామని అన్నారు.



## శేర్లింగంపల్లి అయ్యప్ప సొసైటీలో

# కల్తీ మద్యం గుట్టు రట్టు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** శేర్లింగంపల్లి అయ్యప్ప సొసైటీలో కల్తీ మద్యం నమ్మకం గుట్టు రట్టు... కల్తీ మద్యాన్ని కలుపుతున్న ముఠాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న రంగారెడ్డి ఏఈఎస్ జీవన్ కిరణ్, ఎక్సైజ్ సిబ్బంది.. అయ్యప్ప సొసైటీలోని ట్రిప్స్ బార్ లో జోరుగా కల్తీ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని పక్కా సమాచారంతో బారుపై దాడి చేసిన ఎక్సైజ్ పోలీసులు మద్యాన్ని కల్తీ చేస్తుండగా ప్రత్యక్షంగా పట్టుకున్నారు. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు... అధిక ధరల మద్యం బాటిళ్ల లో తక్కువ ధర మద్యం, నీళ్లను కలుపుతున్న ముఠా గుట్టు ఎక్సైజ్ పోలీసులు రట్టు చేశారు. మద్యం కల్తీ చేస్తున్న వ్యక్తులను శేర్లింగంపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. సుమారు 1.48 లక్షల కల్తీ మద్యాన్ని స్వాధీనం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. బార్‌ను రెన్యూవల్ చేయకుండా ఫీజు కూడా చెల్లించకుండా అక్రమ మద్యం కల్తీకి పాల్పడుతున్నవైనం వెలుగులోకి వచ్చింది. రంజాన్ షాపులో 2690 ధర కలిగిన జెమ్‌సన్ బాటిల్లో, 1000 ధర కలిగిన ఓక్స్‌మిత్ మద్యాన్ని కలుపుతుండగా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. బార్ లైసెన్స్ ఓనర్ ఉద్యాకుమార్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ రెడ్డి, బార్ లో పని చేసే ఉద్యోగి పునిత్ పట్నాయక్ లపై కేసు నమోదు చేసినట్లు లింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. 75 మద్యం బాటిళ్ళు, 55 ఖాళీ బాటిళ్లను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# కుంభమేళా తరహాలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు

## సమావేశాలతో ప్రజలను ఉత్సాహపరుస్తున్న నన్నపునేని నరేందర్



**వరంగల్, మహా;** రాష్ట్రంలో కుంభమేళా తరహాలో బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు బహిరంగ సభ ఏర్పాట్ల తో పాటు జన సమీకరణ విషయంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నియోజకవర్గం లో డివిజన్ల వారీగా అనేక సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తూనే కార్యకర్తలను ఉత్సాహపరుస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఎల్కతుర్తిలో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ మాటల కోసం అన్ని వర్గాల ప్రజలంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని రైతుల పంట పొలాలకు నీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి పోతున్నాయని, పండిన కొద్ది పంటను ప్రభుత్వం కొనక రైతులు ధాన్యం తగలబెట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నాడు 14 ఏళ్లు ఉద్యమం చేసి పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసాము. నేడు 16 నెలలు ప్రతిపక్షంలో ఉన్న తెలంగాణ ప్రజల కోసమే బిఆర్ఎస్ పని చేస్తుందన్నారు. కెసిఆర్ ఇన్నాళ్లు మౌనంగా ఉన్నాడని ఇప్పుడు సభలో ఏం చెబుతాడో మాకు ఏం భరోసా ఇస్తాడో అని ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని అన్నారు. వరంగల్ తూర్పు నుంచి వేలాది గా ప్రజలను సభకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఉండొద్దు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**కాటారం, మహా :** రబి సీజన్లో వరి ధాన్యం కొనుగోలులో రైతుల ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని, క్షేత్రస్థాయిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.ధాన్యం కొనుగోలులో రైతుల ఆవేదన చాలా ఉందని, ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, డిఆర్డీఏ, సహకార, వ్యవసాయ, సింగిల్ విండో చైర్మన్, ట్రాన్స్ పోర్టర్లుతో యాసంగి దాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ అందరి దగ్గర సమస్యలున్నాయని, సరిదిద్దుకోవాలని సూచించారు.రైతుల పడుతున్న ఇబ్బందులు చెపుతున్నానని, పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని, రైతులకు నష్టం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయడం లో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో జరిగే సంఘటనలు తాను చెప్తున్నానని రైతులను ఇబ్బందులు పెడితే ఈ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. గన్ని బస్తాలు తగ్గించి ఇస్తున్నారని సింగిల్ విండో చైర్మన్లు ఎమ్మెల్యే దృష్టికి తేగా తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిఎం ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి సకాలంలో దాన్యం రవాణాలో ఇబ్బందులు వస్తే బ్లాక్ లిస్టులో పెడతామని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లును హెచ్చరించారు. ధాన్యం రవాణా వాహనాలకు జీపీఆర్ఎస్ పెట్టాలని, ఆర్టిఓ ద్వారా తనిఖీ చేపిస్తామని తెలిపారు. అన్ని వాహనాలు నంబర్లతో సహా డ్రైవర్ ఫోన్ నంబర్లు ఇవ్వాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసి ట్రక్ షీట్ ఇచ్చిన తరువాత రైతులకు భాద్యత లేదని, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లదే భాద్యతని తెలిపారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడి

# హేయమైన చర్య

**డోర్నకల్ ,మహా:** కాశ్మీరులో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, అమాయక టూరిస్టులను బలిగొన్న పాకిస్థాన్ ఉగ్రవాద దాడిని ఖండిస్తున్నామని మరిపెడ జామా మసీద్ పెద్ద మౌలానా బది ఉజ్జమా తెలిపారు. మరిపెడ మండల కేంద్రంలో ఉన్న జామా(మర్కస్) మసీద్ కమిటీ సభ్యులు జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కి నిరసనగా శుక్రవారం నమాజ్ ప్రార్ధనలకు చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం గెస్ట్ హౌస్ ఎదురుగా గాంధీ విగ్రహం దగ్గర భారీ ఎత్తున ముస్లిమ్స్ పాల్గొని పాకిస్థాన్ ముర్దాబాద్, హిందుస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మజీద్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు టూరిస్టులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపటం అమానవీయ ఘటన అన్నారు. యావత్ భారతదేశం కుల మతాలకతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం అన్నారు.

# దేశ సమగ్రత పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు

## మహమ్మద్ ఇమ్రాన్ అరెస్టు రిమాండ్ కు తరలింపు

**వరంగల్, మహా;** ఇటీవల కాశ్మీర్ పెహల్గాంలో హిందువులపై జరిగిన ఉగ్రవాదుల దాడి పైన సోషల్ మీడియా ప్లాట్ఫారం ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసిన వరంగల్ ఎల్బీనగర్ కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్, తండ్రి పేరు మహమ్మద్ అలీ అబ్బాస్ ప్రస్తుతం నివాసం రియాజ్ నగర్ హైదరాబాద్ ను శుక్రవారం అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తుమ్మ గోపిరెడ్డి మాట్లాడుతూ ఏ మతానికి చెందిన వారైనా దేశ సమగ్రతను, ఐక్యతను చెడగొట్టే విధంగా సోషల్ మీడియా ఉపయోగించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే వారి పై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని మట్టేవాడ ఇన్స్పెక్టర్ తెలిపారు.

### తుర్కయంజాల్ ఇన్చార్జ్ కమిషనర్గా ఎస్. రవీందర్రెడ్డి

**అబ్దుల్లాపూర్మెట్,మహా:** తుర్కయంజాల్ ఇన్చార్జ్ కమిషనర్గా సింగిరెడ్డి రవీందర్రెడ్డి బాధ్యతలు తీసుకున్నాడు. ప్రస్తుతం ఇక్కడ కమిషనర్గా కొనసాగుతున్న అమరేందర్రెడ్డి సెలవులో ఉండడం వలన సీడీఎంఏ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాలకు మేరకు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్రెడ్డి కి తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

### వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ విఠల్

**వరంగల్, మహా:** వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్, దేశాయిపేట రోడ్డు వద్ద మట్టెవాడ ఎస్ఐ విఠల్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. అంతేకాకుండా వాహనాలకు సంబంధించిన పత్రాలను వారి వారి వాహనంలో ఉండే విధంగా చూసుకొవాలని ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు.



# భక్తి శ్రద్ధలతో బొడ్రాయి ప్రధమ మహోత్సవం

**డోర్నకల్ మహా:** మరిపెడ మండలం ఆనేపురం గ్రామంలో శుక్రవారం గ్రామ రక్షణకు గ్రామ అష్టైశ్వర్యాలు సిద్ధికి బొడ్రాయి గౌరీ శీతల మాత దేవతలకు ప్రత్యేక పూజలు ఘనంగా వైభవంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ లో గల ప్రధాన బొడ్రాయి వద్ద పేద పండితులు అర్చక బృందం ఆధ్వర్యంలో వేద మంత్రాలు చరణాల మధ్య బొడ్రాయి పండుగ మొదటి వార్షిక పూజలను గ్రామస్తులందరూ పూజలు చేస్తూ ప్రారంభించారు. బొడ్రాయి వద్ద ప్రత్యేకంగా పంచమృత అభిషేకాలు కుంకుమార్చన విశేష పూజలు వేదబ్రాహ్మణులు నిర్వహించారు గణపతి మృత్యుంజయ గౌరీ మాత శీతల వహించారు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు అమ్మవార్లకు ప్రత్యేక వేదన అభ్యర్థులను సమర్పించారు బొడ్రాయి మహోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది అనంతరం జీవిత ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా భక్తులు బొడ్రాయికి నీళ్లు పోసి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ వేపచెదుల శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లి కంటి యాకయ్య, పులిగుజ్జ నవీన్,రవి ,వీరన్న, నారాయణ ,ఎల్లయ్య, శ్రీశైలం ,వెంకటనారాయణ, అర్జున్ , తదితరులు మహిళలు భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ దేశ సమగ్రతకు, రక్షణకు ఎటువంటి త్యాగానికైనా ముస్లింలు సిద్ధం

## ఉగ్రవాదాన్ని ముస్లింలు సమర్థించరు

### షాద్ నగర్ లో ఉగ్రవాదంపై కదం తొక్కిన ముస్లింలు

### పటేల్ రోడ్ జామియా మస్జిద్ నుండి ఎమ్మార్వో కార్యాలయానికి భారీ ర్యాలీ

### భారత్ వెంటనే ముస్లింలు అంటూ సందేశం

### పహిల్గాం ఉగ్రదాడిపై కన్నెర్ర మృతుల కుటుంబాలకు సానుభూతి

### ఇక్కడే పుట్టాం ఇక్కడే చస్తాం.. భారత్ మా తల్లి




**షాద్ నగర్, మహా :** ఉగ్రవాదాన్ని ఇస్లాం ఎంత మాత్రం సమర్థించదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ముస్లిం మైనార్టీ సోదరులు స్పష్టం చేశారు. పహిల్గాం ఉగ్రవాద దుశ్చర్యపై కదం తొక్కుతూ భారత ప్రభుత్వానికి సంఘీభావం తెలియజేశారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెగిలించాలని దేశానికి ప్రతి ముస్లిం పౌరుడు అండగా నిలుస్తాడని సంఘీభావం తెలియజేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డులో గల జామియా మస్జిద్ నుండి పట్టణానికి చెందిన వేలాదిమంది ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒక మనిషిని హత్య చేస్తే సర్వ మానవాళిని హత్య చేసినట్లేనని ఖురాన్ చెబుతుందని, నిజమైన ముస్లిం ఎప్పుడూ పహల్గావ్ వంటి ఘాతుకానికి పాల్పడరని ఆయన అన్నారు. ఉగ్రవాదం అనేది డబ్బు కోసమో, పరపతి కోసమో సాగించే రాక్షస క్రీడగా పేర్కొన్నారు. జరిగిన ఘటనను ఇస్లాం ముక్త కంఠంతో ఖండిస్తుందన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారికి దేశ రక్షణ వ్యవస్థ తగిన బుద్ధి చెబుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. భారతదేశంలో ముస్లింలు అంతా హిందూ ముస్లిం భాయ్ భాయ్ నినాదంతో ఉన్నారన్నారు. ఉగ్రవాదులను ఈ దేశ ముస్లింలకు ముడి పెట్టి చూడవద్దన్నారు. ఈ దేశ సమగ్రతకు, రక్షణకు ఎటువంటి త్యాగానికైనా ముస్లింలు సిద్ధంగా ఉంటారన్నారు. పహల్గావ్ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మరోసారి గుర్తు చేశారు.

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి - మహమ్మద్ అలీ ఖాన్ బాబర్**

పహిల్గాం ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపిన సంఘటన అత్యంత దారుణమని పట్టణ మైనార్టీ నేత మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మహమ్మద్ ఇబ్రహీం, అసలు ముక్తార్ అలీ, అబ్దుల్ జామీ తదితరులు పేర్కొన్నారు. ఈ సంఘటనను ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తుందని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఈరోజు సాయంత్రం 7:30 గంటల సమయంలో పట్టణంలో క్యాండిల్ ర్యాలీ ముస్లిం సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘటనను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేస్తున్నామని ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని వారు డిమాండ్ చేశారు.

**మా మనోభావాలను కించపరచవద్దు**

పహిల్గాం ఘటనను అడ్డంగా పెట్టుకుని రాజకీయంగా ముస్లింలను టార్గెట్ చేయొద్దని షాద్ నగర్ పట్టణ మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్ పేర్కొన్నారు. టెర్రరిస్టులు ఎంతోమంది ఎన్నో వర్గాల వారు ఉండవచ్చని, నక్సలైట్లు ఇంకా ఇతర వర్గాల వారు ఎందరో అసాంఘిక శక్తులు ఉన్నారని కాకపోతే ముస్లిం మతస్తులనే టార్గెట్ చేసి దేశం నుండి వారిని వేరుగా చేసే ప్రయత్నం చేయవద్దని అప్పీల్ చేశారు. ముస్లింలు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నారని దేశం కోసం తాము ముందు వరసలో ఉంటామని పేర్కొన్నారు. దేశ ద్రోహులు అన్నీ మతాల్లో ఉన్నారని కేవలం ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని కొందరు మాట్లాడడం సబబు కాదని పేర్కొన్నారు. ఈ దేశం కోసం ఏ త్యాగానికైనా తమ సిద్ధంగా ఉన్నామని అనవసరంగా హిందూ ముస్లింల సఖ్యతను దెబ్బతీయకూడదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయంలో ప్రభుత్వానికి ఉగ్రవాదుల చర్యను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.. స్థానిక తహసీల్దార్ పార్థసారథి కి మెమోరాండం అందజేశారు. ఈ ర్యాలీ హఫీజ్ సయ్యద్ మునవ్వర్ అలీ, హఫీజ్ సయ్యద్ అజార్, సయ్యద్ ఇబ్రహీం, బాబర్ అలీ ఖాన్,సర్వర్ పాషా,షాద్ నగర్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి దాస్,జమృద్ ఖాన్,రబ్ జామి, జాకిర్ హుస్సేన్,అసద్, గౌస్ జానీ,మహబూబ్, ముబీన్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, కబీర్ అహ్మద్, అలీం సకిబ్,ముస్తాక్ హుస్సేన్,పాషా, తాహేర్, ఖదీర్, సలీం, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలో అవినీతి ప్రక్షాళన జరగాలి

## రెవిన్యూ మొబైల్ కోర్టును ఏర్పాటు చేయాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో టీజీ రైతు సంఘం డిమాండ్



**వరంగల్ మహా:** తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతు భవనం అబ్బని కుంటలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సోమ రామ్మూర్తి తెలంగాణ ఉద్యమకారుల కన్వీనర్, రైతు కూలీ సంఘ రాష్ట్ర నాయకులు మాచర్ల బాలరాజు, ఏఐ కెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ ఆర్ఎస్పి జిల్లా నాయకులు వల్లందాస్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి చట్టం స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావడం ధరణిలో ఉన్నటువంటి వివాదాస్పదమైన అంశాలను తొలగించి కొంత సరళతరంగా చట్టాన్ని రూపొందించారు. కాగా ఇది భూమికి గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతాలలో ఉన్న భూమికి శాశ్వత పరిష్కారం ఇవ్వకపోవచ్చు ఆ విధంగా చట్టం కొంత అసమర్థంగా ఉన్నట్టుగా రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడింది. రెవెన్యూ వ్యవస్థలో విపరీతంగా అవినీతి పేరుకుపోయిందని గ్రామస్థాయి నుంచి మొదలుకొని పై స్థాయి వరకు రెవిన్యూ అధికారులంతా కూడ పలుకుకొని కొందరు అవినీతికి పాల్పడుతున్నారు. ఈ అవినీతిని గత ప్రభుత్వంలో నియంత్రించలేక పోయిందని ప్రస్తుతము అదే వ్యవస్థలో ఈ అధికారులు తిష్ట వేసుకొని ఉన్న కారణంగా చట్టం మంచిదే అయిన కూడా అది అమలుకు నోచుకోలేక ప్రజలు ప్రయోజనాలు పొందలేరని సమావేశంలో వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామ రెవెన్యూ భూములను పట్టణాలను పట్టణ పరిశ్రమ భూములను అన్నింటిని కూడా ప్రభుత్వం ఆధునిక సర్వే నిర్ధారణ చేసి నిక్షితమైన పటాలను రూపొందించవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం దాన్ని నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నది మ్యాపు సరిగా లేకపోతే పట్టేదారు రిజిస్ట్రేషన్ చేసినా కూడా దాని సరిహద్దుల విషయంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని, గతంలో పట్టిన గతే ఇప్పుడు కూడా ఈ పాస్ పుస్తకాలకు అదే స్థితి వచ్చే అవకాశం ఉంటుంది. సత్వర పరిష్కారం కోసం కలెక్టర్ ఆర్డీవో తాసిల్దారులకు సమన్వయ అధికారాలు కల్పించి రైతులకు న్యాయం చేకూర్చేరకంగా వీరికి అధికారాలు హర్షించదగిన విషయంగా సమావేశం అభిప్రాయబడింది. రెవెన్యూ చట్టానికి సంబంధించిన అంశాలపై సమాజానికి అవగాహన కల్పించడం కోసం మొదటగా రైతులతో తాలుక స్థాయిలో ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్థాయి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలకు కార్పొరేషన్ మెంబర్లకు మహిళ సంఘాలకు రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ప్రభుత్వమే చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది.



# సోలార్ విద్యుత్ లైట్ ను ధ్వంసం చేసిన దుండగులు

**డోర్నకల్, మహా:** మరిపెడ మండలం స్టేజి తండా గ్రామపంచాయతీ బుడ్డ తండా నందు గత ప్రభుత్వం లక్ష 75 వే ల రూపాయల వ్యయంతో ఎంపీ కవిత నిధులనుండి సోలార్ విద్యుత్ లైట్ ను అమర్చడం జరిగింది. తండా నందు కొంతమంది యువకులు ఆవాల డబ్బుకు అలవాటు పడి నల్ల బెల్లం వ్యాపారం చేస్తున్న క్రమంలో వాళ్ల వ్యాపారానికి అడ్డుగా ఉన్నందున. సోలార్ విద్యుత్ లైటును దుండగులు ధ్వంసం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో విద్యుత్ కాంతులు ఉండాలని ఉద్దేశంతో మరిపెడ మండలంలో ప్రతి గ్రామంలో సోలార్ విద్యుత్ లైను అమర్చడం జరిగింది. కానీ ఆ విద్యుత్ లైటు వాళ్ల వ్యాపారానికి అడ్డుగా ఉన్నందున గత రాత్రి సోలార్ విద్యుత్ లైట్ ను మిషిన్ సహాయంతో దుండగులు ధ్వంసం చేశారని గ్రామస్తులు వాపోతున్నారు.


# లాభాలకు చెక్.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



శుక్రవారం ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ ముగిసే సమయానికి భారీ నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ 588.90 పాయింట్లు లేదా 0.74 శాతం నష్టంతో 79,212.53 వద్ద, నిఫ్టీ 207.35 పాయింట్లు లేదా 0.86 శాతం నష్టంతో.. 24,039.35 వద్ద నిలిచాయి. లక్ష్మీ ఫైనాన్స్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్, కారారో ఇండియా, బటర్‌ఫ్లై గాంధీమతి అప్లయెన్స్, మనక్సియా స్టీల్స్, కంట్రీ కాండోస్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో నిలువగా.. SRM కాంట్రాక్టర్స్, PVP వెంచర్స్, భండారీ హౌజియరీ ఎక్స్‌పోర్ట్స్, మైండ్‌టెక్ (ఇండియా), మాగ్నమ్ వెంచర్స్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో ఉన్నాయి.

## సత్తా చాటిన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్

# రూ.35 వేల కోట్లకుపైగా బిజినెస్




ముంబయి: ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ 2025 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 35,577 కోట్ల రూపాయల న్యూ బిజినెస్ ప్రీమియం సాధించింది. గత సంవత్సరం 38,238 కోట్లతో పోలిస్తే, రెగ్యులర్ ప్రీమియం 11% వృద్ధి చెందింది. ప్రొటెక్షన్ న్యూ బిజినెస్ ప్రీమియం 4,095 కోట్ల రూపాయలు, వ్యక్తిగత ప్రొటెక్షన్ ప్రీమియం 793 కోట్ల రూపాయలుగా నమోదైంది. వ్యక్తిగత న్యూ బిజినెస్ ప్రీమియం 26,360 కోట్ల రూపాయలతో 11% వృద్ధి సాధించింది. పన్ను తర్వాత లాభం 2,413 కోట్ల రూపాయలతో 27% వృద్ధి చెందగా, సాల్వెన్సీ నిష్పత్తి 1.96 వద్ద బలంగా ఉంది. ఆస్తుల నిర్వహణ 4,48,039 కోట్ల రూపాయలకు 15% వృద్ధి చెందింది, డెట్-ఈక్విటీ మిశ్రమం 61:39గా ఉంది. 94% డెట్ పెట్టుబడులు ట్రిపుల్ ఏ, సావరిన్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో ఉన్నాయి. దేశవ్యాప్తంగా 309,034 మంది బీమా నిపుణులు, 1,110 కార్యాలయాలతో బ్యాంకాషూరెన్స్, ఏజెన్సీ, కార్పొరేట్ ఏజెంట్లు, బ్రోకర్లు, పీవోఎస్, వెబ్ అగ్రిగేటర్ల ద్వారా విస్తృత సేవలు అందిస్తోంది.

### 2025 మార్చి 31 నాటి పనితీరు

- వ్యక్తిగత రేటెడ్ ప్రీమియం 19,354 కోట్ల రూపాయలతో 22.8% మార్కెట్ వాటా.
- ఏపీఈ 21,417 కోట్ల రూపాయలతో 9% వృద్ధి.
- వ్యక్తిగత న్యూ బిజినెస్ సమ్ అష్యూర్డ్ 2,76,918 కోట్ల రూపాయలతో 43% వృద్ధి.
- 13 నెలలు, 61 నెలల పర్సిస్టెన్సీలో 63 బీపీఎస్, 528 బీపీఎస్ మెరుగుదల.
- వీవోఎన్‌బీ 5,954 కోట్ల రూపాయలతో 7% వృద్ధి, మార్జిన్ 27.8%.
- ఐఈవీ 70,250 కోట్ల రూపాయలతో 21% వృద్ధి.
- ఆపరేటింగ్ రిటర్న్ ఆన్ ఎంబెడెడ్ వాల్యూ 20.2%.
- ఆస్తుల నిర్వహణ 4,48,039 కోట్ల రూపాయలతో 15% వృద్ధి.
- సాల్వెన్సీ నిష్పత్తి 1.96.

## మే నెలలో బ్యాంక్ హాలిడేస్: ఇదిగో జాబితా..




ఏప్రిల్ నెల ముగియనుంది. మే నెల వచ్చేస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) వచ్చే నెల సెలవుల జాబితాను కూడా విడుదల చేసింది. మే నెలలో శని, ఆదివారాలతో కలిపి మొత్తం 12 బ్యాంకు సెలవులు ఉంటాయి.

**మే నెలలో బ్యాంకు సెలవుల జాబితా**

- మే 1, 2025 - కార్మిక దినోత్సవం, మహారాష్ట్ర దినోత్సవం
- మే 4, 2025 - ఆదివారం
- మే 9, 2025 - రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి
- మే 10, 2025 - రెండవ శనివారం
- మే 11, 2025 - ఆదివారం
- మే 12, 2025 - బుద్ధ పూర్ణిమ
- మే 16, 2025 - సిక్కిం స్టేట్ డే
- మే 18, 2025 - ఆదివారం
- మే 24, 2025 - నాల్గవ శనివారం
- మే 25, 2025 - ఆదివారం
- మే 26, 2025 - కాజీ నజ్రుల్ ఇస్లాం పుట్టినరోజు
- మే 29, 2025 - మహారాణా ప్రతాప్ జయంతి

బ్యాంకులకు వెళ్లి చేసుకోవాల్సిన ఏదైనా అత్యవసరమైన పని చేసుకోవాలనుకునే వారు బ్యాంక్ హాలిడేస్ గమనించి ముందుగానే పనులు పూర్తి చేసుకోవాలి. అయితే ఆన్‌లైన్ సేవలు అన్నీ సెలవు దినాల్లో కూడా అందుబాటులో ఉంటాయి.

## ధర ఎక్కువైనా అస్సలు తగ్గని జనం..

# ఒకేరోజు 52 కార్ల డెలివరీ



చైనీస్ ఎలక్ట్రిక్ ఆటోమోటివ్ దిగ్గజం 'బీవైడీ' (బిల్డ్ యువర్ డ్రీమ్స్) ఇటీవల ఇండియన్ మార్కెట్లో 'సీలియన్ 7' లాంచ్ చేసింది. కంపెనీ ఈ కారును లాంచ్ చేసినప్పటి నుంచి కొనుగోలుదారులు దీనిని ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల ఒకే రోజు 52 కార్లను డెలివరీ చేసి.. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌ను సాధించినట్లు ప్రకటించింది. గతంలో చాలా కంపెనీ వందలాది వాహనాలను డెలివరీ చేశాయి. కానీ బీవైడీ కంపెనీ డెలివరీ చేసిన కారు ధరలు ధర రూ. 48.9 లక్షల నుంచి రూ. 54.9 లక్షలు మధ్య ఉన్నాయి. ఇంత ఖరీదైన కార్లను 52 డెలివరీ చేయడం బహుశా ఇదే మొదటిసారి. ఈ కారణంగానే కంపెనీ అమ్మకాల్లో అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. సీలియన్ 7 ఎలక్ట్రిక్ కార్ల డెలివరీకి సంబంధించిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నాయి. బీవైడీ సీలియన్ 7 ఎలక్ట్రిక్ కారు ప్రీమియం, పర్ఫామెన్స్ అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. ప్రీమియం వేరియంట్ ఒకే ఎలక్ట్రిక్ మోటారుతో 308 Bhp పవర్, 380 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తే.. పర్ఫార్మెన్స్ వేరియంట్ డ్యూయల్ మోటార్ సెటప్ ద్వారా 523 Bhp పవర్, 690 Nm టార్క్ అందిస్తుంది. ఈ రెండూ 82.56 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ ద్వారా వరుసగా 567 కిమీ, 542 కిమీ రేంజ్ అందిస్తాయి. మంచి డిజైన్, అత్యాధునిక ఫీచర్స్ కలిగిన ఈ కారు సేఫ్టీలో 5 స్టార్ రేటింగ్ పొందింది.

# భార్యలు చాలా తెలివైనవారు

## హర్ష్ గోయెంకా ట్వీట్



సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు ఆసక్తికరమైన విషయాలను షేర్ చేస్తూ ఉండే.. RPG గ్రూప్ చైర్మన్ 'హర్ష్ గోయెంకా' భార్యల తెలివితేటలను ప్రశంసిస్తూ.. ఓ ట్వీట్ చేశారు. ఇది ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది. 10 సంవత్సరాల క్రితం.. నేను రూ. 8 లక్షలకు కారు కొన్నాను. ఆమె రూ. 8 లక్షలకు బంగారం కొన్నది. ఈ రోజు ఆ కారు విలువ రూ. 1.5 లక్షలకు చేరింది. బంగారం విలువ రూ. 32 లక్షలకు చేరింది. నేను బంగారం కొనడం మానేద్దాం.. వెకేషన్‌కు వెళ్దాం అన్నాను. వెకేషన్ 5 రోజులు మాత్రమే ఉంటాయి, బంగారం ఐదు తరాలు ఉంటుందని ఆమె చెప్పిందని హర్ష్ గోయెంకా చెప్పారు. నేను ఒక లక్ష రూపాయలు పెట్టి మొబైల్ ఫోన్ కొన్నాను. అదే ధరకు ఆమె బంగారం కొన్నది. నా ఫోన్ ధర ఇప్పుడు రూ. 8వేలు. ఆమె కొన్న బంగారం రూ. 2 లక్షలు. దీన్ని బట్టి చూస్తే 'భార్యలు చాలా తెలివైనవారు' అని గోయెంకా చెప్పారు. ఈ ట్వీట్ ఎంతోమంది నెటిజన్లను ఆకర్శించింది. చాలామంది ఈ విషయంలో ఏకీభవించారు. ఇప్పటికైనా భార్యలు మాట వినాలంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు.



# దేశం-విదేశం

NATIONAL-INTERNATIONAL



# పాన్ వరల్డ్ హైవే.. 14 దేశాలను కలుపుతూ..



ప్రస్తుతం అంతా పాన్ ఇండియా, పాన్ వరల్డ్ స్థాయి అంటూ తెగ చర్చ జరుగుతోంది. అయితే, దానికి కాస్తా భిన్నంగా పాన్ హైవే(PAN Highway.. గురించి ఎప్పుడైనా విన్నారా.. ఎప్పుడైనా చూశారా?. తెలియకపోతే ఇప్పుడు తెలుసుకోండి.. ఈ హైవే అగ్రరాజ్యం అమెరికాలో ఉంది. ఈ రోడ్డు మార్గం పొడవు ఏకంగా 30,600 కిలోమీటర్లు (దాదాపు 19,000 మైళ్ళు). ఇది 14 దేశాలను కలుపుతూ వెళ్తోంది. అందుకే దీన్ని పాన్ అమెరికా హైవే అని పిలుస్తున్నారు. ఈ గురించి మరిన్ని వివరాలు ఇలా.. రోడ్లు, హైవేలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు, ప్రదేశాలు, సంస్కృతులను కలుపుతాయి. ఒక దేశంలో రోడ్డు రవాణా వ్యవస్థ బాగుంటేనే ఆర్థికంగా ఎదిగే అవకాశం కూడా ఉంటుంది. ఈ క్రమంలోనే అమెరికాలో ప్రపంచంలోనే అతి పొడవైన రోడ్డు మార్గం నిర్మించారు. దీంతో, ఈ పాన్ అమెరికా హైవే.. రికార్డుల్లోకి ఎక్కింది.

### 30,600 కిలోమీటర్ల పొడవు..

పాన్‌అమెరికన్ హైవే.. అలాస్కాలోని ప్రుధో బేలో ప్రారంభమై అర్జెంటీనాలోని ఉషుయాలో ముగుస్తుంది. ఉత్తర అమెరికా.. దక్షిణ అమెరికాను కలుపుతుంది. ఈ రోడ్డు మార్గం దాదాపు 30,600 కిలోమీటర్లు (దాదాపు 19,000 మైళ్ళు) విస్తరించి ఉంది. ప్రపంచంలోనే అతి పొడవైన డ్రైవింగ్ చేయగల రహదారిగా రికార్డు సృష్టించింది. పాన్‌అమెరికన్ హైవే ఉత్తర, మధ్య, దక్షిణ అమెరికా అంతటా ఒకదానికొకటి అనుసంధానించబడిన రహదారుల ద్వారా విస్తరించి ఉంది. మరీ ముఖ్యంగా ప్రపంచంలోని అత్యంత సరళ రేఖలలో ఒకటిగా ఈ హైవే పరిగణించబడుతోంది. ఇది ఎలాంటి మలుపులు లేకుండా.. సరళ రేఖగా ఉంటుంది. ఈ రోడ్డు ఒక చివర నుంచి మరో చివరకు చేరుకోవాలంటే దాదాపు 60 రోజుల సమయం పడుతుంది. విరామం లేకుండా రోజుకు 500 కిలోమీటర్లు ప్రయాణిస్తే.. గమ్యస్థానం చేరుకునే అవకాశం ఉంది.

### 14 దేశాలను కలుపుతూ..

పాన్ అమెరికా రహదారి 14 దేశాలను కలుపుతూ వెళ్తోంది. కెనడా, యునైటెడ్ స్టేట్స్, మెక్సికో, గ్వాటెమాల, ఎల్ సాల్వడార్, హోండురాస్, నికరాగ్వా, కోస్టారికా, పనామా, కొలంబియా, ఈక్వెడార్, పెరూ, చిలీ, అర్జెంటీనాను కలుపుతుంది. ఇది కేవలం ఒక మార్గం మాత్రమే కాదు. ఈ రోడ్డుపై ప్రయాణ సమయంలో ఎన్నో వింతలు, ప్రకృతి దృశ్యాలు, సంస్కృతులు, చరిత్రలను తెలుసుకోవచ్చు. ఈ హైవే ఎడారులు, పర్వతాలు, వర్షారణ్యాలు, తీర ప్రాంతాలతో సహా వివిధ వాతావరణాలు కలిగిన ప్రాంతాల గుండా వెళ్తోంది. ఈ రోడ్డు నిర్మాణంపై 1920లో మొదటి సారి చర్చలు జరగ్గా.. 1937లో 14 దేశాలు పాన్‌అమెరికన్ హైవే కన్వెన్షన్‌పై సంతకం చేశాయి. 1960లో రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యి వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ రహదారిపై ట్రాఫిక్ లేకుండా వాహనాలు ప్రయాణం సాగిస్తున్నాయి. లాంగ్ రైడ్ వెళ్లాలనుకునే వారు ఈ మార్గంలో వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తుంటారు.

# దాడిని తీవ్రంగా ఖండించిన అరబ్ దేశాలు

## ప్రధాని మోదీకి మాక్రాన్, మెలోనీ ఫోన్






**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రమూకలు 26 మంది పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉదంతాన్ని ఇరాక్, జోర్డాన్, ఖతార్ తదితర అరబ్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు సంఘీభావం ప్రకటించిన ఈ దేశాలు, మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించాయి. యూరప్ దేశాల సమాఖ్య ఈయూ కూడా దారుణాన్ని ఖండించింది. భారత్‌కు సంఘీభావం తెలిపింది. లక్ష్యమేదైనా, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అందరూ ఖండించాల్సిందేనని స్పష్టం చేసింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. దేశ భద్రత, స్థిరత్వానికి భంగం కలిగించే ఇటువంటి శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అదేవిధంగా, పహల్గాం దాడి నేపథ్యంలో ప్రధాని మోదీకి గురువారం ఇటలీ ప్రధానమంత్రి మెలోనీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఫోన్ చేసి మాట్లాడారు. మృతుల కుటుంబాలకు వారు సానుభూతి తెలిపారు. అమాయకులను దారుణంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల పైశాచికాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మెలోనీ, మాక్రాన్‌లకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారని, దాడికి కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని చెప్పారని విదేశాంగ శాఖ తెలిపింది.

## ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్ కన్నుమూత



**బెంగళూరు:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్ (84) కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కస్తూరి రంగన్ గతంలో జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. ఈయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరిరంగన్. కేరళ ఎర్నాకులంలో కస్తూరి రంగన్ జన్మించారు. ఈయనది విద్యావంతుల కుటుంబం. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. ఖగోళ శాస్త్రం, స్పేస్ సైన్స్ మీద 240 పేజీల థియరీని సమర్పించారాయన. 1994 నుంచి 2003 దాకా.. తొమ్మిదేళ్లపాటు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ISRO)కి ఆయన చైర్మన్‌గా పని చేశారు. 200309 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. మోదీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి కస్తూరి రంగన్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. కేంద్ర ప్రభుత్వం ఆయన్ని పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్‌తో సత్కరించింది. మొత్తం 27 యూనివర్సిటీల నుంచి గౌరవ డాక్టరేట్‌లు అందుకున్నారాయన. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో చైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. రంగన్ భార్య 1991లో కన్నుమూశారు.

## పాక్ పౌరులను తక్షణమే వెనక్కి పంపించండి




**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ పౌరుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు శుక్రవారం ఫోన్ చేశారు. పాక్ పౌరుల్ని గుర్తించి తక్షణమే వెనక్కి పంపాలని ఆదేశించినట్లు సమాచారం. పహల్గం ఉగ్రదాడి తర్వాత పాకిస్థానీయుల వీసాలు కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. వారం లోపు దేశం విడిచిపోవాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్రాలను కేంద్ర హోం శాఖ మరోమారు అప్రమత్తం చేసింది. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాకిస్థానీయులపై పోలీసులు నజర్ వేశారు. పాక్ పౌరులకు సంబంధించిన వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్‌లో 208 మంది పాకిస్తానీయులు నమోదు అయినట్లు తెలుస్తోంది. వీరిలో లాంగ్ టర్మ్ వీసా ఉన్నవాళ్లు 156 మంది.. షార్ట్ టర్మ్ వీసా కలిగిన వారు 13 మంది ఉన్నట్లు తేలింది. వీళ్లను రెండు రోజుల్లో వెళ్లిపోవాలని పోలీసులు సూచించినట్లు సమాచారం.

### నల్లరిబ్బన్‌లతో నమాజ్‌కు..

పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ.. మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ మక్కా మసీదులో నల్ల రిబ్బన్లతో ముస్లింలు నమాజ్‌కు హాజరయ్యారు. మరోవైపు..శాస్త్రిపురంలోని ఒక మసీదులో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ నమాజ్ కోసం వచ్చిన వాళ్లకు నల్లటి రిబ్బన్ పంపిణీ చేశారు.

## ఔను.. చెత్త పనులు చేశాం..

# తప్పు ఒప్పుకున్న పాక్



అమెరికా, బ్రిటన్ కోసమే చెత్త పనులు చేశామని.. ఉగ్రవాదాన్ని పోత్సహించడం పొరబాటని అర్థమైందంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించారు. అమెరికా కోసమే ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆయన తప్పును ఒప్పుకున్నారు. ఉగ్రవాదం వల్ల చాలా ఇబ్బందులు పడ్డామన్నారు. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాతో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం దాడి అనంతరం భారత్‌తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు ఇవ్వడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని.. దీని మీరు అంగీకరిస్తారా? అంటూ జర్నలిస్టు ప్రశ్నించగా.. "అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు తాము ఈ చెత్త పనులన్నీ చేస్తున్నామంటూ ఖవాజా బదులిచ్చారు. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదన్నారు. లష్కరే తోయిబాకు గతంలో పాకిస్థాన్‌తో కొన్ని సంబంధాలు ఉన్నాయని కూడా ఖవాజా ఆసిఫ్ అంగీకరించారు. అయితే, ఇప్పుడు ఈ ఉగ్రవాద సంస్థ అంతమైందన్నారు.


మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | శనివారం, హైదరాబాద్ | 26-04-2025
ANN తెలుగు



# నాన్సెన్స్ అంటున్నా... కుర్రహీరోయిన్లతో ఆగని సీనియర్ హీరోల రొమాన్స్..!

"అవును రష్మికతో చేస్తున్నా..తర్వాత ఆమె కుమార్తెతో కూడా నటిస్తా..మీకేంటి ప్రాబ్లమ్?" అంటూ తీవ్ర స్వరంతో అడిగిన సల్మాన్‌ఖాన్ ప్రశ్నలో విసుగును గమనించారా? మన దేశంలో అనేక భాషలకు చెందిన వయసు పైబడిన హీరోలు అందరిలో పైకి కనపడని చిరాకులకు అది ప్రతిరూపంగా చెప్పొచ్చు. కొంత కాలంగా సీనియర్ హీరోలు తమకు జోడీ కడుతున్న హీరోయిన్ల విషయంలో తీవ్రమైన విమర్శలు ఎదుర్కుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్‌కు గురవుతున్నారు. వృద్ధాప్యానికి చేరువలో ఉన్న నటులు తమకన్నా చాలా తక్కువ వయస్సు గల మహిళా కథానాయకులతో జతకట్టడం అనేది ఇటీవల తరచూ వివాదాలు విమర్శలకు కారణమవుతోంది. కొందరు దీనిని దీనిని వృత్తి పరమైన అంశంగా సమర్థిస్తున్నారు. మరికొందరు, ఇది హానికరమైన మూస పద్ధతులను కొనసాగిస్తుందని వయసు పెరిగిన నటీమణులకు అవకాశాలను పరిమితం చేస్తుందని వాదిస్తున్నారు. తమ కన్నా బాగా తక్కువ వయసు ఉన్న వారితో రొమాంటిక్ పాత్రలలో పెద్ద వయసున్న మగవాళ్లు నటించడం అనేది ఈనాటిది కాదు ఇది ఎప్పటి నుంచో సర్వసాధారణంగా మారింది.. అయితే చర్చా వేదికలు పెరగడం, భావ వ్యక్తీకరణ మార్గాలు విస్తృతం కావడంతో ఇప్పుడు ఈ తరహా రొమాన్స్‌ను నాన్సెన్స్‌గా తిట్టిపోయడం కూడా పెరుగుతోంది. ఒకప్పుడు సీనియర్ హీరోలుగా ఉన్న ఎన్టీయార్, ఏయన్నార్‌లు తమ కన్నా చాలా చిన్న వయసు అమ్మాయిల పక్కన నటించినా... ఎవరూ పెద్దగా పట్టించుకున్న దాఖలాలు

అదేపని ఇప్పుడు సీనియర్ హీరోలైన బాలకృష్ణ, నాగార్జునలు చేస్తే మాత్రం విమర్శకులు నోళ్లకు పదను పెడుతున్నారు. అందుకే బాలకృష్ణ గత కొంత కాలంగా హీరోయిన్లతో రొమాన్స్ చేసే పాత్రలకు బదులు తన వయసుకు తగ్గ పాత్రలతో సరిపెట్టుకుంటున్నాడు. వయసు కనపడనీయని నాగార్జున మన్మధుడు 2లో రకుల్‌కి ముద్దొచ్చాడేమో కానీ... మరోవైపు విమర్శకుల నోటికి బాగా పనిచెప్పాడు. అలాగే హీరో రవితేజ కూడా గత కొంత కాలంగా ఇదే విషయంలో విమర్శలు ఎదుర్కుంటున్నాడు. హీరోలు తమకన్నా కనీసం 20 ఏళ్ల వయసు తక్కువ ఉన్న యువతులతో నటించడం బాలీవుడ్‌లో సర్వసాధారణం. ఎప్పుడో 1980లలోనే దయావన్ లో వినోద్ ఖన్నా తనకన్నా 21 ఏళ్ల చిన్నదైన మాధురి దీక్షిత్‌తో ఆన్‌స్క్రీన్ రొమాన్స్ చేశాడు. నిశ్శబ్ద్‌లో, సీనియర్ అమితాబ్ బచ్చన్ తన కంటే 46 ఏళ్లు చిన్న వయస్సులో ఉన్న జియాఖాన్ తో కలిసి నటించాడు. ఇక దీపికా పదుకొణె ఓం శాంతి ఓం చిత్రంలో తనకన్నా 20 ఏళ్ల సీనియర్ షారూఖ్ ఖాన్ పక్కన తెరంగేట్రం చేసింది. కాగా, రబ్ నే బనా ది జోడిలో అరంగేట్రం చేసిన అనుష్క శర్మ షారూఖ్ కంటే 23 ఏళ్లు చిన్నది. గజినిలో అమీర్ ఖాన్, సహ నటి కంటే 20 సంవత్సరాలు పెద్దవాడు. 44 ఏళ్ల అజయ్ దేవగన్ 23 ఏళ్ల తమన్నాతో కలిసి హిమ్మత్‌వాలా చేశాడు. ఇలా చెప్పుకుంటూ పోతే... ఎన్నో సినిమాలు కనిపిస్తాయి. అయితే ఈ ట్రెండ్ తగ్గకపోగా రోజురోజుకూ పెరుగుతోన్నట్టు కనిపిస్తోంది. సల్మాన్‌ఖాన్ ఏక్ థా టైగర్‌లో తనకన్నా 19 ఏళ్లు చిన్నదైన కత్రినా కైఫ్‌తో నటించాడు. దబాంగ్‌లో 20 ఏళ్ల చిన్నదైన సోనాక్షి సిన్హా తో నటించాడు. ఇప్పుడు ఏకంగా తనకన్నా 32ఏళ్ల చిన్నదైన రష్మిక మందన్నతో జోడీ కట్టాడు. మరోవైపు మన మెగాస్టార్ చిరంజీవి కూడా తన సమకాలీకుడైన కమల్ హాసన్ కుమార్తె శృతిహాసన్‌తో స్టెప్స్ వేయడం చూశాం. ఈ పరిస్థితి మారాలని, హీరోలు వయసుకు తగినట్టుగా తమ జోడీలను ఎంచుకోవాలనే డిమాండ్ ఎప్పుడూ ...యిలో వినిపిస్తోంది.




# 2064లో అసలేం జరగనుంది?

## తెలుసుకోవాలంటే ఈ ట్రైలర్ చూసేయండి!

శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధానపాత్రల్లో నటించిన తాజా చిత్రం 'కలియుగం2064'. ఈ సినిమాకు ప్రమోద్ సుందర్ దర్శకత్వం వహిస్తున్నారు. తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కించిన ఈ చిత్రం వచ్చేనెల 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే తెలుగు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాను ఆర్కే ఇంటర్నేషనల్, ప్రైమ్ సినిమాస్ బ్యానర్లపై కేవస్ రామకృష్ణ, కే రామ్ చరణ్ నిర్మించారు. ఈ సినిమాను తెలుగులో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేస్తున్నారు. ట్రైలర్ చూస్తే రాబోయే కాలంలో 2064లో మనుషులు ఎలా ఉంటారనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. భయంతో, ఆకలితో చద్దామా.. లేదంటే పోరాడి చద్దామా? అనేది మన చేతుల్లో ఉంది అనే డైలాగ్ వింటే మానవుడు తన మనుగడే చేసే పోరాటంగా చిత్రీకరిస్తున్నట్లు అర్థమవుతోంది. 2064లో మనుషులు పరిస్థితి ఏంటనే కోణంలోనే ఈ సినిమాకు రూపొందించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి డాన్ విన్సెంట్ సంగీతమందిస్తున్నారు.

# క్రీడా వార్తలు | SPORTS NEWS



# సీఎస్‌కే కంచు కోట బద్దలు..

## 12 ఏళ్ల తర్వాత తొలిసారి

ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఈ మెగా టోర్నీలో భాగంగా చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఎస్‌ఆర్‌హెచ్ విజయం సాధించింది. 155 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ 5 వికెట్లు కోల్పోయి 18.4 ఓవర్లలో చేధించింది. ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటర్లలో ఇషాన్ కిషన్(44) టాప్ స్కోరర్‌గా నిలవగా.. కమిందు మెండిస్(32 నాటౌట్), నితీష్ కుమార్ రెడ్డి(19 నాటౌట్) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. సీఎస్‌కే బౌలర్లలో నూర్ ఆహ్మద్ రెండు వికెట్లు పడగొట్టగా.. జడేజా, ఖాలీల్ అహ్మద్, కాంబోజ్ తలా వికెట్ సాధించారు. కాగా చెపాక్‌లో సీఎస్‌కేపై ఎస్‌ఆర్‌హెచ్ విజయం సాధించడం 12 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే 19.5 ఓవర్లలో 154 పరుగులకే ఆలౌటైంది. సీఎస్‌కే బ్యాటర్లలో డెవాల్డ్ బ్రెవిస్(42) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మాత్రే(30), రవీంద్ర జడేజా(21) రాణించారు. ఎస్‌ఆర్‌హెచ్ బౌలర్లలో హర్షల్ పటేల్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. ప్యాట్ కమ్మిన్స్, జయదేవ్ ఉనద్కట్ తలా రెండు వికెట్లు సాధించారు. ఈ ఓటమితో సీఎస్‌కే ప్లే ఆఫ్ ఆశలు దాదాపు గల్లంతు అయినట్లే.


# విరాట్ కోహ్లి తొందరపడ్డాడు..

## అప్పటి వరకు ఆడాల్సింది: సురేష్ రైనా



ఐపీఎల్ 2025లో టీమిండియా స్టార్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి దుమ్ములేపుతున్నాడు. గురువారం చిన్నస్వామి స్టేడియం వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లి హాఫ్ సెంచరీతో మెరిశాడు. కోహ్లికి ఇది వరుసగా రెండో హాఫ్ సెంచరీ కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో 42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 70 పరుగులు చేసి కింగ్ కోహ్లి ఔటయ్యాడు. ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడిన విరాట్.. 392 పరుగులతో ఆరెంజ్ క్యాప్ రేసులో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో కోహ్లిపై భారత మాజీ క్రికెటర్ సురేష్ రైనా కీలక వ్యాఖ్యలు చేశాడు. విరాట్ చాలా త్వరగా అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు రిటైర్ ప్రకటించాడని, 2026 టీ20 ప్రపంచ కప్ వరకు ఆడింటే బాగుండేదని రైనా అభిప్రాయపడ్డాడు. "విరాట్ కోహ్లి టీ20 క్రికెట్ నుంచి కాస్త ముందుగా రిటైర్ అయ్యాడని నేను ఇప్పటికీ భావిస్తున్నాను. ప్రస్తుతం అతడు ఆడుతున్న తీరును చూస్తుంటే టీ20 ప్రపంచకప్ 2026 కొనసాగింటే బాగుండేది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో కోహ్లి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అతడు ఇప్పటికీ చాలా ఫిట్‌నెస్‌గా కన్పిస్తున్నాడు" అని స్టార్ స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రైనా పేర్కొన్నాడు. కాగా టీ20 వరల్డ్‌కప్ 2024 విజయం అనంతరం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజాలు అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. కాగా అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో విరాట్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 125 మ్యాచ్‌లు ఆడి, 48.69 సగటుతో 4188 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, 38 అర్ధ సెంచరీలు, 124 ఫోర్లు, 54 సిక్సర్లు ఉన్నాయి. టీ20 ప్రపంచ కప్‌లలో కోహ్లి 1292 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

# ధోని అరుదైన రికార్డు..



టీమిండియా దిగ్గజం, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తన కెరీర్‌లో 400వ టీ20 మ్యాచ్ మైలు రాయిని అందుకున్నాడు. ఐపీఎల్ 2025లో చెపాక్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ధోని ఈ ఘనత సాధించాడు. ఈ ఫీట్ సాధించిన నాలుగో భారత క్రికెటర్‌గా ధోనీ రికార్డులకెక్కాడు. 400 టీ20లు ఆడిన భారత ఆటగాళ్ల జాబితాలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ(456) అగ్రస్థానంలో ఉన్నాడు. రెండో స్థానంలో దినేష్ కార్తీక్ ఉండగా.. మూడో స్థానంలో విరాట్ కోహ్లి(407) కొనసాగుతున్నాడు. ధోని తన టీ20 కెరీర్‌లో భారత్, సీఎస్‌కే, రైజింగ్ పూణే సూపర్‌జెయింట్, జార్ఖండ్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. తన కెరీర్‌లో 400 టీ20లు ఆడి 135.90 స్ట్రైక్ రేట్‌తో 7,566 పరుగులు చేశాడు. అందులో 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అదేవిధంగా వికెట్ కీపర్‌గా 318 ఔట్లలో మిస్టర్ కూల్ భాగమయ్యాడు. ఇక ఓవరాల్‌గా వరల్డ్ టీ20 క్రికెట్‌లో ఈ ఫీట్ సాధించిన జాబితాలో వెస్టిండీస్ మాజీ కెప్టెన్ కిరాన్ పొలార్డ్(695) తొలి స్థానంలో ఉన్నాడు.

# వారెవ్వా మెండిస్.. ఐపీఎల్ చరిత్రలోనే సంచలన క్యాచ్



ఐపీఎల్ 2025లో చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ కమిందు మెండిస్ సంచలన క్యాచ్‌తో మెరిశాడు. మెండిస్ అద్భుతమైన క్యాచ్‌తో సీఎస్‌కే ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్‌ను పెవిలియన్‌కు పంపాడు. చెన్నై ఇన్నింగ్స్ 13వ ఓవర్ వేసిన హర్షల్ పటేల్ ఐదో బంతిని బ్రెవిస్‌కు ఔట్ సైడ్ ఆఫ్ స్లో డెలివరీగా సంధించాడు. ఆ బంతిని బేబీ ఏబీడీ లాంగాఫ్ దిశగా భారీ షాట్ ఆడటానికి ప్రయత్నించాడు. షాట్ సరిగ్గా కనక్ట్ కావడంతో అంతా సిక్స్ అని భావించారు. కానీ లాంగాఫ్‌లో ఉన్న మెండిస్ అద్భుతం చేశాడు. లాంగ్‌ఆఫ్‌లో ఉన్న మెండిస్ గాలిలోకి తన ఎడమ వైపునకు దూకి సూపర్‌మ్యాన్‌లా క్యాచ్ అందుకున్నాడు. ఇది చూసిన బ్రెవిస్ ఒక్కసారిగా షాక్ పోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఈ ఏడాది సీజన్‌లో అత్యుత్తమ క్యాచ్ అని నెటిజన్లు కొనియాడుతున్నారు. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే 19.5 ఓవర్లలో 154 పరుగులకే ఆలౌటైంది. చెన్నై బ్యాటర్లలో డెవాల్డ్ బ్రెవిస్(42) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మాత్రే(30), రవీంద్ర జడేజా(21) రాణించారు. ఎస్‌ఆర్‌హెచ్ బౌలర్లలో హర్షల్ పటేల్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. ప్యాట్ కమ్మిన్స్, జయదేవ్ ఉనద్కట్ తలా రెండు వికెట్లు సాధించారు. సీఎస్‌కే కెప్టెన్ ధోనికి ఇది 400వ టీ20 మ్యాచ్ కావడం గమనార్హం.

# చరిత్ర సృష్టించిన మహ్మద్ షమీ..



టీమిండియా స్టార్ పేసర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో ఇన్నింగ్స్ తొలి బంతికే అత్యధిక సార్లు వికెట్ తీసిన బౌలర్‌గా షమీ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ 2025లో చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఓపెనర్ రషీద్‌ను మొదటి బంతికే ఔట్ చేసిన షమీ.. ఈ అరుదైన ఫీట్‌ను సాధించాడు. షమీ ఇప్పటివరకు ఇన్నింగ్స్ మొదటి బంతికి నాలుగు సార్లు వికెట్ సాధించాడు. జాక్వెస్ కాలిస్, కెఎల్ రాహుల్, ఫిల్ సాల్ట్, షేక్ రషీద్‌లను తొలి బంతికే షమీ ఔట్ చేశాడు. ఇప్పటివరకు ఈ రికార్డు న్యూజిలాండ్ స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ పేరిట ఉండేది. బౌల్ట్ మూడు సార్లు మొదటి బంతికే వికెట్ పడగొట్టాడు. తాజా మ్యాచ్‌తో బౌల్ట్ ఆల్‌టైమ్ రికార్డును బ్రేక్ చేశాడు. అయితే షమీ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడంలో మాత్రం విఫలమవుతున్నాడు. భారీగా పరుగులు సమర్పించుకుని జట్టుకు భారంగా మారుతున్నాడు. ఈ మ్యాచ్‌లో కూడా మూడు ఓవర్లు బౌలింగ్ చేసిన షమీ.. 28 పరుగులిచ్చి కేవలం ఒక్క వికెట్ మాత్రమే పడగొట్టాడు. ఇక ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే 19.5 ఓవర్లలో 154 పరుగులకే ఆలౌటైంది. సీఎస్‌కే బ్యాటర్లలో డెవాల్డ్ బ్రెవిస్(42) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మాత్రే(30), రవీంద్ర జడేజా(21) రాణించారు. ఎస్‌ఆర్‌హెచ్ బౌలర్లలో హర్షల్ పటేల్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. ప్యాట్ కమ్మిన్స్, జయదేవ్ ఉనద్కట్ తలా రెండు వికెట్లు సాధించారు. సీఎస్‌కే కెప్టెన్ ధోనికి ఇది 400వ టీ20 మ్యాచ్ కావడం గమనార్హం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com